
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :49 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం ఆగస్టు 14, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## సుప్రీంకోర్టు సంచలన

# తీర్పు

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్

తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



**న్యూఢిల్లీ,ఆగస్ట్13(తెలుగు వెలుగు):** సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను మిగతా2లో...

## అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి దామోదర ఆదేశం




**హైదరాబాద్,ఆగస్ట్13(తెలుగు వెలుగు):** రాష్ట్రానికి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, మిగతా2లో...

## భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి..

- అమెరికా వెళ్లనున్న ప్రధాని మోడీ!



**న్యూఢిల్లీ:ఆగస్ట్13(తెలుగు వెలుగు):** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై సుంకాల మీద సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యుఎస్ లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేయాలంటూ.. మిగతా2లో...



## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

- 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు

**నాగార్జునసాగర్,ఆగస్ట్13(తెలుగు వెలుగు):** నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎలో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ మిగతా2లో...

## రాఖీ పౌర్ణమి సందర్భంగా

# ఆర్టీసీలో రద్దీ

● మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు ● అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ● సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి




**హైదరాబాద్,ఆగస్ట్13(తెలుగు వెలుగు):** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది మిగతా2లో...




## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా

డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ సవాల్

**హైదరాబాద్,ఆగస్ట్13(తెలుగు వెలుగు):** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మిగతా2లో...

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి

కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం



2లో

ఎక్కువ ధృవీకరణ

పత్రాలకు అనుమతి మంచిదే

విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య



## బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

**న్యూఢిల్లీ: ఆగస్ట్13(తెలుగు వెలుగు):** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా


మిగతా2లో...

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు

# రెడ్ అలర్ట్

రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు

వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న



**హైదరాబాద్,13(తెలుగు వెలుగు):** తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు మిగతా2లో...

# భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి..

(మొదటి పేజీ తరువాయి)

భారత్ పై ట్రంప్ రెండు సార్లు 25 శాతం చొప్పును అధనపు సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. మేం చెప్పినట్లు వినకపోతే.. ముందు ముందు ఇంకా పెంచుతామని ట్రంప్ హెచ్చరించాడు. ఈ క్రమంలో ప్రధాని మోడీ వచ్చే నెల సెప్టెంబర్ లో న్యూయార్క్‌కు వెళ్లే అవకాశం ఉందని అధికారిక వర్గాలు తెలిపాయి. అక్కడ 80వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం సెప్టెంబర్ 9న ప్రారంభమవుతుంది. ఉన్నత స్థాయి జనరల్ డిబేట్ సెప్టెంబర్ 23-29 వరకు కొనసాగుతుంది. ఈ సమావేశాలకు ప్రధాని మోడీ, ట్రంప్ తోపాటు పలువురు ప్రపంచ నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ, ట్రంప్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో భారత్-అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యలపై పరిష్కారం కోసం ట్రంప్ తో మోడీ చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే, పలు దేశాల అధిపతులతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.

# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో సాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# అత్యవసర సేవలకు సిద్దంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమే-టె-డ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీ-లను 24 గంటలు అందుబాటు-లో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీష్రియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవా లన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

# రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

# తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మ ల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం



### - తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:ఆగస్ట్13(తెలుగు వెలుగు):** వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

# తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష



### అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి

### కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం

**హైదరాబాద్,ఆగస్ట్13(తెలుగు వెలుగు):** తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

# నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

**హైదరాబాద్,ఆగస్ట్13(తెలుగు వెలుగు):** దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు- ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4-0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు- చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు-న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.



# విశ్వ శాంతికై వీర శైవుల పాదయాత్ర




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 13:** విశ్వశాంతి కై తాలూకా వీరశైవ లింగాయత్ సమాజంతో పాటు శ్రీ రాచన్న స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో జహీరాబాద్ నుండి బడంపేట్ మహా పాదయాత్ర తేదీ 17.08.2025 ఉదయం 7.00 గంటలకు జహీరాబాద్ శ్రీ రాచన్న స్వామి ఆలయం నుండి బయలుదేరుతుందని ఆ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆగూర్ శివరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.లోక కళ్యాణం కోసం చేపడుతున్న ఈ మహా పాదయాత్ర కార్యక్రమానికి వీర శైవ లింగాయత్ సమాజ్ సభ్యులు శివ నామ స్మరణతో సంకీర్తన చేస్తూ పాదయాత్ర లో పాల్గొంటారని తెలిపారు.జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాష్ , తాలూకా వీరశైవ లింగాయత్ యూత్ అధ్యక్షులు శ్రీ సిద్దాపురం అరుణ్ , జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బండి శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా , శివకుమార్, కౌలాస్ రాకేష్, చేతన్, చిటుకులు విట్టల్ ఆలయ ఇ ఓ శివ రుద్రప్ప ఆలయ అర్చకులు జగదీశ్వర్ స్వామి, చిన్న వీరయ్య స్వామి లింగాయత్ సమాజ్ సభ్యులకు శివరాజ్ కృతజ్ఞతలు తెలిపారు

## పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరైన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



ఈరోజు హైదరాబాద్ కూకట్పల్లి నైనా కన్వెన్షన్ సెంటర్లో జరిగిన షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరైన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించారు. వారితోపాటు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గురువారెడ్డి, నాయకులు గిరివర్ధన్ రెడ్డి, షాద్ నగర్ బిజెపి నాయకులు ఉన్నారు

## గొల్ల శివకుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**

**తండ్రి గొల్ల బుచ్చయ్యకు పదివేల ఆర్థిక సాయం**




రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మొగిలిగిద్ద గ్రామానికి చెందిన గొల్ల శివకుమార్ కుటుంబానికి అంతక్రియల ఖర్చులకోసం పదివేల రూపాయలను షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన గొల్ల శివకుమార్ మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ నిన్న అతని పార్వతీహానికి నివాళులు అర్పించారు. ఈరోజు జరిగిన అంత్యక్రియల సందర్భంగా అతని తండ్రికి 10,000 గ్రామస్తుల ద్వారా సాయం అందజేశారు. శివకుమార్ కుటుంబానికి తమ వంతు సహకారం అండ ఎల్లవేళలా ఉంటుందని ప్రతాపరెడ్డి తెలిపారు. తండ్రి గోల్లబుచ్చయ్యకు డబ్బులు అందజేసిన వారిలో గ్రామ పెద్దలుమాజీ ఎంపీటీసీ కోట్ల శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గుప్, పాషాభాయ్, అజ్జు, ర్యాకల వెంకటేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు..



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సనత్ నగర్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) ఆగస్టు 13:** భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మూడు, నాలుగు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించినదని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల లో నుండి బయటకు రావద్దని కోరారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం, తీగలు తెగిపడటం, వరద నీరు నిలిచి పోవడం, చెట్లు కూలిపోవడం వంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు జిహెచ్ఎంసి Helpline: 21111111. Phone : 040-23225397. లకు పిర్యాదు చేయాలని తెలిపారు. రోడ్లపై నీటితో నిండిన గుంటలు ఉండటం, జారిపడటం వంటివి జరిగే అవకాశాలు ఉన్నందున వాహనదారులు కూడా డ్రైవింగ్ లో జాగ్రత్తగా వ్యవహరించాలని వివరించారు. జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్, ఎలెక్ట్రికల్, శానిటేషన్ తదితర అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే పిర్యాదులపై సంబంధిత క్షేత్రస్థాయిలోని అధికారులకు తక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఓపెన్ నాలాలు పొంగి వరదనీరు సమీపంలోని కాలనీలు, ఇండ్లలోకి చేరకుండా పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ప్రధాన రోడ్లతో పాటు కాలనీలు, బస్తీలలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా, సాఫీగా నీటి ప్రవాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- **కలెక్టర్ అధ్యక్షతన సిఎస్ఆర్ కమిటీ సమావేశం**

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 13 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ లో సిఎస్ఆర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులుసేకరించాలని ,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు.గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమలు సిఎస్ఆర్ నిధులు ఎంత మేరకు ఖర్చు చేశాయి ,అన్న వివరాలు అందజేయాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంకా సిఎస్ఆర్ నిధులు ఎన్ని నిధులు మిగిలి ఉన్నాయో సేకరించి, విద్య, వైద్య ఆరోగ్య వంటి అవసరమైన విభాగాలకు కేటాయించేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ , CSR క్లస్టర్ అధికారులు చర్యలుచేపట్టాలనిసూచించారు.సి ఎస్ ఆర్ నిధులతో జరుగుతున్న పనులు, ఇంకా ప్రారంభం కాని పనుల వివరాలను , సి ఎస్ ఆర్ నిధులు వినియోగిస్తున్న శాఖల నుంచి సేకరించేందుకు జిల్లా ప్రణాళిక అధికారికి ఆదేశాలు ఇచ్చారు. విద్యాశాఖలో సిఎస్ఆర్ నిధులతో అనుమతించబడిన పనుల వివరాలను జిల్లా విద్యాధికారిఅందజేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో అనుమతించబడిన పనుల వివరాలను జిల్లా వైద్యాధికారి అందించాలి. సిఎస్ఆర్ నిధులతో పనులు చేపట్టే అర్హత కలిగిన కంపెనీల వివరాలు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉండే సిఎస్ఆర్ నిధుల వివరాలు సేకరించాలని సిఎస్ఆర్ కమిటీ సభ్యులకు ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, అవసరమైతే సంబంధితశాఖలకుస్వాధీనపరచాలని సూచించారు.అలాగే, జిల్లాలో అవసరమున్న పనులను గుర్తించి, వాటి వివరాలను సిఎస్ఆర్ కమిటీకి నివేదిక రూపంలోసమర్పించాలన్నారు. సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలను ఈ ఈ సోషల్ వెల్ఫేర్ , సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులు తనిఖీ చేయాలన్నారు. తదుపరి సమావేశానికి సిఎస్ఆర్ నిధులకు సంబంధించిన సమగ్రంగా వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ , సి పి ఓ . బాలశౌరి, డి ఏ ఓ వెంకటేశ్వర్లు , డి ఐ ఈ ఓ గోవిందరావు , డి ఏం %డ%హెచ్ ఓ ,నాగ నిర్మల ,సంబంధిత శాఖలఅధికారులుపాల్గొన్నారు .

# పథకాల వినియోగంపై చైతన్యం అవసరం : శీను నాయక్

**గిరిజన తండాల అభ్యర్థులకు అవగాహన సదస్సు..**




ప్రభుత్వ పథకాలపై చైతన్యంగిరిజనుల ఉపాధి కోసం ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న పథకాలను ఉపయోగించుకునే దిశగా ప్రతి ఒక్కరిలో చైతన్యం అవసరమని ఆదివాసి కాంగ్రెస్ నేత శీను నాయక్ అన్నారు. పట్టణంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ఎంపిక చేయబడిన గిరిజన తండాల అభ్యర్థులకు డీఏజెవిఏ కేంద్ర ప్రభుత్వ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార అధికారులు శైలిమ, యేసుదాసు పాల్గొని పథకాలపై అవగాహన కల్పించారు. 90 శాతం ప్రభుత్వ సబ్సిడీ పై ఫిషరీస్ యాక్టివిటీస్ లో ఉన్న అభ్యర్థులకు 16 రకాల కాంపోనెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 10 శాతం లబ్దిదారుని వాటాకి పీఎంఎంఎస్ వై పథకానికి అనుసంధానం చేయబడుతుందని వివరించారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని మండలాల నుంచి ఎంపికైన అభ్యర్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు..



# జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ విజ్ఞప్తి

- **రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ డా.సిద్దం.**


**ఉజ్వల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు**



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 13:** గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా,చెరువుల నిండి వాగులు వంకలు పొరలే అవకాశం ఉన్న కారణంగా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి వర్షానికి తడిసి ఉన్న కరెంటు పోల్స్ ను ముట్టుకోకూడదు ముఖ్యముగా తెలుపునది ఉతికిన బట్టలు ఇనుప తీగ దండాలకు అరవేయకండి ఎందుకంటె ఇప్పుడు కురుస్తున్నా వర్షాల వల్ల ఇనుప తీగ కు కరెంటు వచ్చే ప్రమాదం ఉంటుది కావున జాగ్రతగా ఉండటం మంచిది.. పశువుల కాపరులు గొర్రెల మందలను వీలైనంతవరకు వర్షం, తగ్గేవరకు మేపడానికి వెళ్లకూడదు.. పాత శిధిలా వ్యవస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలి..వర్షాల వల్ల ఇంకా ఏవైనా ఇబ్బందికర పరిస్తితులు ఏర్పడితే వెంటనే పోలీసు, రెవెన్యూ,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లకు సమాచారం అందించి తక్షణ సహాయం పొందగలరు మనవి..అధికారులు పార్టీ నాయకులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయక కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి...మీ యన్.గిరిధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

# శంకర్పల్లి మున్సిపల్ ప్రజలకు రాబోయే రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు

- **ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మాజీ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ సూచించారు**



**తెలుగు వెలుగు ఆగస్టు 13శంకర్ పల్లి :** శంకర్ పల్లి మున్సిపల్ ప్రజలకి తెలియజేయునది ఏమనగా రాగల రెండు మూడు రోజులు భారీ నుండి అతి భారీగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాకుండా ఉండాలని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, మరియు వాహనాలు మీద వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలి అని చెట్ల క్రింద వాహనాలను నిలుపరాదనీ తెలియ చేయడమైనది. కావున ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండగలరని కోరనైనది. పట్టణ పరిధిలో ఎవైన శిథిలావస్థకు గురైన భవనములు ఉన్నచో ఏవైనా ఇబ్బందికర సంఘటనలు ఏర్పడినట్లయితే శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన టోల్ ఫ్రీ నెంబర్ 8897600207 ని సంప్రదించగలరు.

## రాష్ట్రానికి నేటి నుంచి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ.



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 13 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు.హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రిఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించిసేవలందించాలన్నారు.అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఎలక్ట్రీషియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆరోగ్యశాఖఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## "ఆటోను అతివేగంగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. నుజ్జునుజ్జై..!

**జోగిపేట ఆగస్టు 13 తెలుగు వెలుగు ప్రతినిధి:** అల్లాదుర్గం మండలంలో ఘోర రోడ్డుప్రమాదంచోటుచేసుకుందిమండలంలోని చిల్వర గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్టీసీ బస్సు లింగంపల్లి వైపు వెళ్తుండగా చిల్వర బ్రిడ్జి వద్ద ఆగి ఉన్న ఆటో ను అతివేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనగా ఆటోలో ఉన్న ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం వారిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



మరో ముగ్గురిని నేషనల్ హైవే వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో గ్రామస్తులు కోపోద్రిక్తులై రహదారిపై బైఠాయించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులను సముదాయించారు. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జు గా మారింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి: పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్

**● ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి వరద ప్రభావ ప్రాంతాల పరిశీలన చేసిన కలెక్టర్ ● గర్భిణీ స్త్రీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాలి ● బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళరాదు ● అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దు ● కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155**





**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 13 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయని ఈ వరదలపట్లప్రజలఅప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరి తోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ బుధవారంజహీరాబాద్ నుండి బూచినెల్లి గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. నారింజ వాగు నుండి వచ్చే వరదను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు, నారింజవాగు పరివాహక ప్రాంతం వివరాలను తెలిపే మ్యాపు ద్వారా కలెక్టర్కు వరద ఉధృతిని వివరించారు. భారీ వర్షాల కారణంగా జహీరాబాద్ న్యాల్కల్ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను కలెక్టర్ ఎస్పీలు సమీక్షించారు. భారీ వర్షాలు ఈదురుగాలును వరద ప్రవాహాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నదులు ,వాగులు ,చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జ్ ల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప , ప్రయాణాలు చేయకూడదని సూచించారు . అన్ని శాఖల అధికారులు సిబ్బంది, తమ కార్యస్థానాలలో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు , గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీలు న్యాల్కల్ మండలం నారింజ వాగుకు వర్షానికి వచ్చే వరదను కలెక్టర్ ఎస్పీలు పరిశీలించారు. నారింజ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఎంత ఉంది అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు వాగు దగ్గరికి ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని నేటిపారుదల శాఖఅధికారులకు ఆదేశించారు వాగు కు వరద ఏ ప్రాంతాల నుండి వస్తుంది వరద ఉధృతి ఎంత ఉండొచ్చు అనే విషయాలను నీటిపారుదల శాఖ అధికారులు నరింజ వాగు ప్రవహించే ఏరియా ను మ్యాపు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి బ్రిడ్జిలు జిల్లాకలెక్టర్ఎస్పీలునీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా అడ్డంకులు రహదారిలో దెబ్బతినే ప్రమాదం ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. భారీ వర్షాలు దృష్ట్యా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వర్షాల వల్ల ఇబ్బందులు కలిగిన వరద పరిస్థితిలో ఉంటే వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 - 276155 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య , బూచి నెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వర్షాల కారణంగా అనుకోని అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే వారిని సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జహీరాబాద్ ఆర్డీఓ రాం రెడ్డి , తహసీల్దార్ దశరథ్ ,నీటి పారుదలశాఖ అధికారులు ,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు వెంట ఉన్నారు

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**● ప్రమాద అంచున ఉన్నా, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించకూడదు.. ● జహీరాబాద్ సబ్-డివిజన్ పరిధిలో గల చెరువు, వాగులు, బ్రిడ్జ్ లను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఐఎఎస్, జిల్లా ఎస్పీ . ● అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్‌ను సంప్రదించండి. : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**













**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 13 తెలుగు వెలుగు ప్రతినిధి:** గత రెండు, మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా, రానున్న రెండు రోజులలో జిల్లాకు భారీ వర్ష సూచన ఉండటం, ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరే వరద ప్రవాహం వలన చెరువులు, వాగులు, బ్రిడ్జ్ ల వద్ద పరిస్థితిని సమీక్షించడానికి జహీరాబాద్ సబ్-డివిషన్ పరిధిలో గల చెరువులు, బూచనెల్లి వాగు, నారింజ బ్రిడ్జ్, రాయిపల్లి బ్రిడ్జ్, జహారాసంఘం, న్యాలకల్, రాయికోడ్ మండలాలను సందర్శించిన జిల్లా ఎస్పీ, అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈ వరదల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పురాతన ఇండ్లు, లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. ఆనకట్టలు ప్రమాద అంచున ఉన్నట్టు గుర్తిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారంఅందించాలన్నారువరద ప్రవాహం పెరిగి, ఆనకట్టలు ప్రమాద స్థాయికి చేరకముందే, ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంభందిత ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జలాశయాలు చెరువులు, కుంటలు నిండు కుండలా మరే అవకాశం ఉందని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను చూడడానికి, దాటడానికి ప్రయత్నించకూడదన్నారు. నిన్న రాయికోడ్ మండలం లోని యుసుఫ్ పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పిట్టవాగు దాటుతు ప్రమాదవశాత్తూ మృతి చెందాడని పిట్ట వాగును సందర్శించిన ఎస్పీ. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. వరద ప్రవాహం వచ్చే సమయంలో ఎవ్వరూ వాగును దాటాడానికి ప్రయత్నించకూడదని, సూచించారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. ఈ సందర్భనలో ఎస్పీ వెంబడి జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, సబ్ డివిజన్ ఎస్ఐ లు తదితరులు ఉన్నారు.

# భారతదేశంపై 50% సుంకంను రద్దు చేయాలి

**ట్రంప్ దగ్గర మోకరిల్లుతున్న మోడీ**

**దేశ సార్వభౌమా అధికారాన్ని కాపాడుకుందాం**



**సంగారెడ్డి ఆగస్టు 13 తెలుగు వెలుగు ప్రతినిధి:** అమెరికా భారతదేశం పై 50% సుంకాన్ని విధించడానికి వ్యతిరేకిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట కార్పోరేట్ అనే నినాదంతో ఏఐటీయూసీ, రైతు సంఘం ఆధ్వర్యంలో అమెరికా దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మ ను సిపిఐ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మ ను దహనం చేయడం జరిగింది అనంతరం ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం ఏ రెహమాన్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతు భారతదేశంను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాద కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలు వ్యవసాయ కార్పొరేట్ కంపెనీలు వెంటనే వెళ్ళిపోవాలి భారతదేశ రష్యా నుండి ఆయిల్ కొంటున్నారనే నెపం తో ఎగుమతి దిగుమతి పై 50% సుంకం విధించడం హేమమైన చర్య ఇప్పటికే నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి అధరాలను తగ్గించే ప్రయత్నం కూడా చేయని ప్రభుత్వాలు ఎప్పుడు ప్రపంచంలో యుద్ధాలు ఆపే శక్తి ఉన్న నరేంద్ర మోడీ ప్రపంచ నేత అని చెప్పుకునే మన ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మన భారతదేశం పై 50 శాతం సుంకం రద్దు చేయడంలో ఎందుకు విఫలమయ్యారు దేశ రైతులు తమ పండించే ధాన్యాలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని ఎన్నో సంవత్సరాల నుండీ పోరాటలు చేసిన కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు వారిపై నిర్బంధాన్ని విధించారు కానీ ఇప్పుడు వ్యవసాయ రంగాని నిర్వీర్యం చేయడానికి కార్పొరేట్ వ్యవసాయ రంగాన్ని తమ మిత్రులతో కలిసి వారి లాభాపేక్షల కోసం ప్రవేశపెడుతున్నారు. దేశ స్వాతంత్ర అనంతరం కార్మికులు తమ హక్కుల కొరకు పోరాటం చేసి చట్టాలను సాధించుకుంటే కార్మిక హక్కులను కాలరాయడానికి 44 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్లను తెచ్చి వారి హక్కులను హరిసుతున్నారు కార్మికులు ఎన్నో పోరాటాలు నిర్వహించి ఎనిమిది గంటల పని దినాన్ని వారు సాధించుకుంటే కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినంగా జీవో ని తెచ్చి ప్రకటించడం కార్పొరేట్ వారికి లావాపేక్షలను సమకూర్చే మోడీ రోబో గా మారారు అదే తరహా లో మన తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన అనే చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కా పది గంటల పని దినంగా ప్రకటించడం కార్మికులపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుంది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వారి సామ్రాజ్య వాద కార్పొరేట స్నేహితుల కొరకు కాకుండా తమకు అధికారం అంటగట్టిన భారత దేశ ప్రజల కొరకు పని చేయాలి లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఏఐటీయూసీ రైతు సంఘం ఇతర కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తాం ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి,శివశంకర్,మెహబూబ్ ఖాన్,ఖాజా,లక్ష్మి, శివలీల,నర్సమ్మ,కిట్టు, మహేష్, సుజాత సునీత పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో చర్యలేవి

**● జర్నలిస్ట్ ఖాజా పాష కారు అద్దాలు పగలగొట్టి నెల రోజులు గడిచిన పట్టించుకోని పోలీసులు ● దాడికి పాల్పడిన దుండగులపై కేసు నమోదు చేసి వివరాలు తెలపాలి ● దాడి వెనక అంతర్యాన్ని షాద్ నగర్ ప్రజలకు తెలపాలి**

**● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్**



ప్రజా పాలనలో బాధితుల పట్ల పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సభావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. షాద్ నగర్ పట్టణంకి చెందిన జర్నలిస్టు ఖాజా పాషా కారుపై దాడి చేసి అద్దాలు ధ్వసం చేసిన ఘటన జరిగి నెల రోజులు గడుస్తున్న ఇప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్ట్ కారు అద్దాల ధ్వసంఘటనపై నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు స్పందించిన ఫలితం లేదని వాపోయారు. వార్తలు రాసినందుకే దాడులకు తెగబడ్డారని గత కొన్నాళ్ళుగా ప్రచారం జరుగుతుందని, ప్రజల పక్షాన వార్తలు రాసే జర్నలిస్టు ఆస్తులపై దాడి జరిగిన ఎందుకు పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైన స్థానిక పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి కారు అద్దాలను పగలు కొట్టిన వారిని గుర్తించి శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు లేని యేడల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి దుండగులను త్వరలో పట్టుకోవాలని కోరడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుడు పార్టీకి రాజీనామా...

కేశంపేట గ్రామానికి చెందిన యువ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. గత కొంతకాలంగా గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉంటూ గ్రామస్తుల మన్ననలు పొందాడు. పార్టీలో చురుగ్గా ఉంటూ అభివృద్ధి కోసం ఆకాంక్షించే యువకుడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం పట్ల కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో సరైన ప్రాధాన్యం లభించకపోవడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తలసాని పవన్ కుమార్ రెడ్డి మీడియాకు తెలియజేశారు..



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
గురువారం, 14 ఆగస్టు 2025



# చాయ్ వాలా ..గెలుపు జీర్ణించుకోలేక విషప్రచారాలా..

**● రాహుల్ గాంధీ నాయకత్వంపై ఇండియాకూటమిలోనే నమ్మకం లేదు.. ● ఓట్ల చౌర్యం పేరిట పనికిమాలిన రాజకీయాలు ● కాంగ్రెస్ పై భారతీయ జనతా పార్టీ ఆగ్రహం..**

**● రాహుల్ గాంధీ ఎందుకు ఇవ్వడం లేదు: శ్రీ వర్ధన్ రెడ్డి ● బీహార్ ఓటమి భయంతోనే అబద్ధాలు: అందె బాబయ్య**



చాయ్ వాలాగా బడుగు వర్గాలకు దగ్గరై మూడవసారి ప్రధానమంత్రిగా అధికారంలో ఉన్న మోదీ సాధిస్తున్న విజయాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ ఓట్ల చౌర్యం అంటూ కొత్త నాటకానికి తెర తీసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి విమర్శించారు. బిజెపిపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014కు ముందు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్రధాని మోదీ గుజరాత్ మోడల్ ను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న బిజెపి నినాదానికి భయపడి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బిజెపికి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారంటూ దుష్ప్రచారం చేశారని, దానివల్లనే కొన్ని సీట్లను పోగొట్టుకోవాల్సి వచ్చిందని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల తర్వాత హర్యానా, చత్తీస్ గడ్, మహారాష్ట్ర, ఢిల్లీ లాంటి చోట్ల ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ నాయకత్వం పై విశ్వాసం పోయిందని, ఇండియా కూటమి నుంచి 22 మంది దిగ్గజా నాయకుల ద్వారా అతనికి ప్రశ్నలు ఎదురవుతున్నాయని అన్నారు. బీహార్ లో ఓడిపోతామని తెలిసి ఒక ఫేక్ క్యాంపెనింగ్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా రాహుల్ గాంధీకి రాజ్యాంగం మీద నమ్మకం ఉంటే ఎన్నికల కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. అఫిడవిట్ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఇలాంటి వ్యక్తుల పాలనలో దేశం దిగజారిన పరిస్థితుల్లో ప్రధాని మోదీ వచ్చాకే దేశం అభివృద్ధి పదంలో ముందుకు నడిచిందని అన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ఎందుకుతున్న సమయంలో రాహుల్ గాంధీ పాకిస్తాన్ తరహాలో, ట్రంపు తరహాలో మాట్లాడడం విచారకరమన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాతనే భారతదేశపు గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని పేర్కొన్నారు. మనం ఎన్ని విమానాలు కూల్చాం.. ఎంత విజయం సాధించాం అని అడగాల్సింది పోయి మన విమానాలు ఎన్ని కూలిపోయాయి అంటూ అడగడం విడ్డూరంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తమ పదవులకు రాజీనామా చేసి, అదేవిధంగా తెలంగాణలో, కర్ణాటకలో కూడా రాజీనామాలు చేసి తిరిగి ఎన్నికల్లోకి రావాలని, అప్పుడు వాస్తవాలు బయటపడతాయని సవాల్ చేశారు. బీహార్లో ఎన్నికల కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తూ రోహింగ్యాల ఓట్లను తొలగిస్తుందని, దీనివల్ల కాంగ్రెస్ కు చేకూరి నష్టం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా తన పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. మీరు గెలిచితే ఎన్నికలు సక్రమంగా జరిగినట్లు, లేకపోతే అక్రమంగా జరిగినట్లు భావించడం సమంజసం కాదన్నారు. గతంలో 300కు పైగా సీట్లు సాధించిన మేము ప్రజల తీర్పు వల్ల 240 సీట్లకు వచ్చాము. ప్రజా తీర్పును గౌరవించాం. అంతేకానీ కాంగ్రెస్ నాయకుల లా. ఈవీఎంల మీద నేరాన్ని తోయలేదని అన్నారు. దేశం ప్రస్తుతం కుటుంబ పాలన లేని ముక్త కాంగ్రెస్ ను కోరుతుందని అన్నారు. అభివృద్ధి, సుపరిపాలన, సామాజిక న్యాయం ప్రజలు కోరుకుంటున్నారని, అది నరేంద్ర మోదీ వల్లనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మోదీ పాలనలో దేశం వికసిత భారత వైపు ప్రయాణిస్తుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపణలు మాని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గానికి సాగునీటిని అందిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. బిజెపి పై బురద చల్లడం మానేసి గ్రామీణ రహదారులపై శ్రద్ధ చూపాలన్నారు.

**కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలు: అందె బాబయ్య**

బీహార్ ఎన్నికల నేపథ్యంలోనే ఓట్ల చౌర్యం అంటూ కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య ధ్వజమెత్తారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ఏం సాధించాడో చెప్పాలన్నారు. అతను ప్రధాన మంత్రి అయితే దేశాన్ని అమ్ముకుంటాడు అనే ఉద్దేశంతోనే ప్రజలు అతనికి విజయాన్ని అందించలేదన్నారు. ప్రధానిగా నరేంద్ర మోదీ సాధిస్తున్న విజయాల గురించి ప్రపంచమంతా మాట్లాడుకుంటుందన్నారు. అభివృద్ధిలో, ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని నాలుగో స్థానానికి తీసుకువచ్చిన ఘనత మోదీకి దక్కుతుందన్నారు. రేపు మాపు మూడవ స్థానానికి భారత్ చేరబోతుందని, ఇదే జరిగితే తనకు భవిష్యత్తు ఉండదన్న ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ మా దిగజారుతున్నారని ఆరోపించారు. నరేంద్ర మోదీ ఉన్నంతవరకు కాంగ్రెస్ అధికారంలోకి రాదని, రాహుల్ గాంధీ ఆశలు వదులుకోవాలని జోస్యం చెప్పారు. నరేంద్ర మోదీని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు లేదని స్పష్టం చేశారు. ఒక ఉచిత బస్సు తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదని, ఎమ్మెల్యే వాటిపై దృష్టి సారించాలని అన్నారు. నరేంద్ర మోదీ ని కించపరిచే వ్యక్తులు నామరూపాలు లేకుండా పోతారని సవాల్ చేశారు. దొంగ ఓట్లు ఉంటే తీసేయమని చెప్పండి.. దానికి ఎవరు అభ్యంతరం చెప్పరు.. కానీ ఇలాంటి నాటకాలు వాడడం కరెక్ట్ కాదని హెచ్చరించారు. భారతదేశంలో అగ్ర దేశంగా మార్చాలని బిజెపి ముందుకు సాగుతుందని కాంగ్రెస్ నాయకులు గానీ, ఎమ్మెల్యే గాని ఇకనైనా ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని హితువు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి, రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్, చెట్ల వెంకటేష్, ప్రశాంత్, వంశీ, మల్చలం మురళి పాల్గొన్నారు..

## హర్ ఘర్‌తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని తన నివాసంలో ఎగరవేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**● ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేద్దాం దేశ భక్తిని చాటుకుందాం**





హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని తన నివాసంలో ఎగరవేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఈ సందర్భముగా మాట్లాడుతూ మోదీ జీ నాయకత్వంలో ప్రారంభమైన హర్ ఘర్‌తిరంగా ఉద్యమం, దేశ ఐక్యత సూత్రం మరియు దేశభక్తి భావనతో దేశాన్ని మరింత శక్తివంతం చేసే ప్రజా ఉద్యమంగా మారింది. ఈ కార్యక్రమం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు తమ త్యాగం, దీక్ష, అంకితభావంతో స్వతంత్ర భారత స్వప్నాన్ని సాకారం చేయడానికి చేసిన కృషిని మనకు గుర్తు చేస్తుంది అని అన్నారు.ప్రతి భారతీయుడు ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగర వేసి, ఈ దేశభక్తి ఉత్సవంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమములో బీజేఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్ చెట్ల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్,ప్రశాంత్ ముదిరాజ్ ,మల్చలం మురళి ,బోయ కుర్మయ్య,గజ్జల ప్రవీణ్ రమేష్, సాయి, రాము,శివ శంకర్ లింగం, తదితరులు పాల్గొన్నారు..

## ఆగస్టు 16న షాద్ నగర్‌లో నిర్వహించే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల సభను విజయవంతం చేయాలి

**● పెన్షన్ దారుల సభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.. ● వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులు పెన్షన్ దారులందరూ అధిక సంఖ్యలో తరలి రావాలి. ● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ.**



వివరణ :- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4000 పెంచి అర్హులైన ప్రతిఒక్కరికి అందజేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.షాద్ నగర్ బ్లాక్ ఆఫీస్ నందు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి జోగు నాగభూషణ్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ " కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా, కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా నెలకు వెయ్యి కోట్ల చొప్పున 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను పక్కదారి పట్టించి కాళ్లులేనోల్ల, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ డబ్బులను ఎగగొట్టడం రేవంత్ రెడ్డి సర్కార్ కు తగదని మండిపడ్డారు. పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే పేదల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచరు.. ప్రతిపక్షం అడగరు.. ఇద్దెక్కడి న్యాయమని ప్రశ్నించారు.అందాల పోటీలకు, భూస్వాములకు రైతు భరోసాకు, అభివృద్ధి పేరుతో, యాడ్ ల పేరుతో వేల కోట్లు ఖర్చు పెడుతున్నప్పుడు, కాళ్ళు, కళ్ళు, మాట్లాడలేని వికలాంగులకు, వయసు మీద పడిన వృద్ధులకు, భర్త లేకుండా బిడ్డలను పోషించే శక్తీ లేని వితంతువులకు, తీవ్రమైన రోగాలతో చావుతో సావాసం చేస్తున్న కండరాల, రక్త హీనత కల్గిన ఇతర రోగులకు పెన్షన్ పెంచకుండా ఎందుకు అన్యాయం చేస్తున్నావో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల బాధల్ని పట్టించుకోని ప్రభుత్వానికి మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో పోరాటాల ద్వారానే గుణపాఠం చెప్తమని అందుకోసం సెప్టెంబర్ 3 లోపు పెన్షన్ పెంచకపోతే 3న హైదరాబాదు ఎల్బీనగర్ స్టేడియంలో పెన్షన్ దారుల గర్జన మహాసభ నిర్వహించి పెన్షన్ దారుల శక్తి ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని అన్నారు.పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ పేదల కోసం జరిగే చేయూత పెన్షన్ దారుల ఆవేదన సభ షాద్ నగర్ లో జరుగుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పాల్గొంటారని అందుకు ప్రతి గ్రామం నుంచి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహా మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కల్లేపల్లి బాలరాజు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు ఎర్రోళ్ల సురేష్ మాదిగ, చెన్నగల్ల అశోక్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, ఎమ్మార్పీఎస్ నందిగామ ఇంచార్జి చెన్నగల్ల శ్రవణ్ మాదిగ, గూడెం ప్రవీణ్ మాదిగ, జంగారి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ

**తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి: బుద్ధుల జంగయ్య**



100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం మహారాజ గార్డెన్ లో ఈ నెల 19 నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి జయప్రదం చేయాలని మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధుల జంగయ్య సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి భాగాళ నరసింహ రామచంద్రాపూర్ లో విడుదల చేశారు ఈ సందర్భంగా బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్రలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నాడు స్వతంత్ర పోరాటం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం వరకు ఎన్నో వీరియోచితమైన పోరాటాలను నడిపి విజయం సాధించిన మహోన్నత చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని ఆయన కొనియాడారు ఇలాంటి చరిత్ర కలిగిన పార్టీ భారత భూమండలంలో అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పనిచేస్తున్న ఎంతోమంది కార్యకర్తలు కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద ప్రజల పక్షాన బడుగు జీవుల పక్షాన పోరాటాలు నడిపి వారికి ఎన్ను దన్నుగా నిలుస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలియజేశారు ఈ మహాసభలు నాలుగు రోజులపాటు జరుగుతాయి ఈ మహాసభలకు జాతీయ నాయకుల తో పాటు 1000 మంది ప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులపాటు మహాసభకు వస్తారని మొదటి రోజు వేలాది మందితో ప్రదర్శన ఉంటుందని కావున కుందుర్గు మండలం నుంచి కూడా పెద్ద ఎత్తున మహాసభకు హాజరై జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కే వెంకటయ్య జి చంద్రయ్య కే బాలరాజ్ జి శంకరయ్య ఎం రమేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవికుమార్ లక్ష్మి దంపతుల పెళ్లిరోజు వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మిత్రుడు రవికుమార్, లక్ష్మిల 33 వ సంవత్సర వివాహ మహోత్సవ సందర్భంగా మిత్రుడు రవికుమార్ కి జే పురందరెడ్డి సమక్షంలో కేకు కట్ చేసి వారికి మ్యారేజ్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. నిండా నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ రవికుమార్ దంపతులకు అధ్యక్షులు పురందరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వెంకట్రాజు జి ప్రసాద్ తాండవ కృష్ణ హనుమంతు చౌదరి కుమార్ నాగేశ్వరరావు సూర్యనారాయణ మోహన్ రావు లక్ష్మణ్ ప్రదీప్ రమేష్ వేణు సురేషు తదితరులు రవి కి 33 వ సంవత్సర మ్యారేజ్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



## కూకట్పల్లిలో నేడు జరిగే మార్చ్ ఫర్ ది నేషన్ తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి: మాధవరం కాంతారావు





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఆగస్టు 14వ తారీఖున, ఉదయం 10 గంటలకు కూకట్పల్లి జే ఎన్ టి యు నుండి మొదలై కూకట్పల్లి హుడా ట్రక్ పార్క్ వరకు నిర్వహించనున్న మార్చ్ ఫర్ ది నేషన్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బుధవారం మీడియా సమావేశంలో కాంతారావు తెలిపారు. దేశం కోసం దేశ ఐక్యతను చాటేందుకు ఈ తిరంగా ర్యాలీ దోహదపడుతుందని మన దేశంలో ఉంటూ మన దేశాన్నే విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్న అక్రమ వలసదారుల గుండెల్లో గుబులు పుట్టించేలా భారతీయులమైన మనమంతా ఒక్కటేనని చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మార్చ్ ఫర్ ది నేషన్ తిరంగా ర్యాలీలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రాంచందర్రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొంటారని ఈ సందర్భంగా కాంతారావు తెలిపారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మాట ఇచ్చి.. నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- కోర్టుప్రాంగణంలో సిసి రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన న్యాయవాదులు
- షాద్ నగర్ న్యాయవాదులు



అడిగిన పనికి హామీ ఇచ్చి దానిని వెంటనే నెరవేర్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాలరావు తదితర కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలసి కోర్టులో పలు అభివృద్ధి పనులకు వినతిపత్రం సమర్పించారు, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోర్టు ఆవరణలో సీసీ రోడ్డు పనులకు నిధులు కేటాయించి సిసి రోడ్డు వేయడం జరిగింది. బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సిసి రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట ఇచ్చిన వెంటనే పనులు చేయించిన ఎమ్మెల్యే శంకర్ ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు వేణుగోపాలరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ బాబర్, షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం గౌడ్,రాజేందర్ రెడ్డి, బాలరాజు గౌడ్, రాజు నాయిక్, న్యాయవాదులు పెబ్బే శ్రీశైలం, చంద్రశేఖర్ యాదవ్, చెట్ల శంకర్,, చిన్న స్వామి,నరేంద్రనాథ్, రూప్ సింగ్,మణికంఠ, గంగమోని సత్తయ్య అంజి యాదవ్, తదిరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** రైతు వ్యతిరేక నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రం అశ్వారావపేటలో బుధవారం ఎస్కెఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా మార్చి కార్మికుల శ్రమ దోపిడీకి కారణమైనటువంటి నాలుగు కోడ్లను రద్దు చేయాలని, వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ ఇచ్చిన పిలుపులో భాగంగా ఏఐయుకేఎస్ తెలంగాణ రైతు సంఘం, టియు సీఐ, ఏఐటియుసి ల ఆధ్వర్యంలో అశ్వరావుపేటలో రింగ్ రోడ్డు సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంపుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినపల్లి ప్రభాకర్, ఏఐ టియుసి నాయకులు ఎస్ డి సలీం లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక చట్టాలను చేసి రైతులకు ద్రోహం చేసిందని అలాగే కార్పోరేట్ సంస్థలకు వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వ పారిశ్రామిక రంగాన్ని ఉప్పగించడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు గన్నిన రామకృష్ణ, రైతు సంఘ నాయకులు తదితరులు ప్రసంగించారు.

# అంకంపాలెం బాలికల కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలంలోని అంకంపాలెం గ్రామంలో గల ట్రైబెల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ క్రమంలో హాస్టల్ నిర్వహణలో లోపాలను చూసిన ఎమ్మెల్యే జారె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాసిరకంగా ఉండటం, వంటకు ఉపయోగించే కూరగాయలు పరిశీలించి నాణ్యత లేకపోవడంతో తీవ్రంగా మందలించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తెలపాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులను ఆదేశించారు.





# రాజ్యమా ఉలిక్కిపడు...!

- షాద్ నగర్ డబుల్ బెడ్రూంలు "ఓ చెత్త కథ"..
- మరమ్మత్తులకు తెచ్చిన 7కోట్ల సొమ్ము బకాయిలకే..
- డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కంపు కంపు..
- గత సర్కారు తీరుపై దుమ్మెత్తి పోస్తున్న అధికార పార్టీ..

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తిచేసుకుని ఏండ్లు గడుస్తున్నా అవి లబ్ధిదారులకు చేరకుండా నిండు నిర్లక్ష్యాలకు సాక్ష్యంగా నిలిచి ఉన్నాయి. ఖాళీ భవనాలకు ఒకవేళ మాటలు వస్తే ఎన్ని బూతులు తిడుతుందో చెప్పనవసరం లేదు. ఇండ్ల నిర్మించి ఒకరు అధికారం కోల్పోయి నిస్సహాయత వ్యక్తం చేస్తుంటే, ఇదంతా గతపాపమే అని ప్రస్తుత పాలకులు దీర్ఘాలు తీస్తున్నారు. పట్టుమని పది ఇల్లు కూడా గత సర్కార్ పంచలేదనీ పాలకులు చెబుతుంటే ప్రస్తుత సర్కారు కూడా చేతులెత్తేసినట్లయిందనీ లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. దీనికి కారణం బాగుచేద్దామని తెచ్చిన నిధులు "బకాయిల ఖాతాల్లోకి వెళ్లడమే".. దీనితో గత ప్రభుత్వ తీరుపై అధికార పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కప్పదాటు ధోరణి వల్ల షాద్ నగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి ఓ చెత్త కథగా మారింది. చెత్త కథ ఎందుకు అంటున్నామంటే.. సోలిపూర్ వద్ద నిర్మించిన ఇండ్లు ఎప్పుడో చెత్త పాలయ్యాయి. **ఇది కథ కాదు..** నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లక్ష్యంగా గత కేసిఆర్ ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టింది. కానీ ఆ ఇండ్లు అసంపూర్ణపు వెలుగులతో నిరుపేదలకు అందని ద్రాక్షగా నిలిచిపోయాయి. గత ప్రభుత్వం చేపట్టిన పథకంలో షాద్ నగర్ నియోజకవర్గానికి 1,720 ఇండ్లు మంజూరయ్యాయి. వీటిలో 1,300కు పైగా ఇండ్లు పట్టణ శివారులోని ప్రశాంత్ నగర్ కాలనీ శివారులో ఉన్నాయి. 85.68 కోట్ల అంచనాలతో 2018లో నిర్మించే తలపెట్టిన ఈ ఇండ్లను 2021 నాటికే పూర్తి చేశారు. అయితే గత ప్రభుత్వం ఈ ఇండ్లను పంచకుండా జాప్యం చేసింది. 2023 ఎన్నికలకు ముందు ఇక్కడికి వచ్చిన నాటి మంత్రి కేటీఆర్ నామమాత్రంగా ఓ పదిమందికి మాత్రం ఇంటి పట్టాలు ఇచ్చారు. ఎందుకో మిగతావి ఎన్నికల అనంతరం ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత కెసిఆర్ ప్రభుత్వం ఇంటికి పోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం రావడం జరిగాయి. ఇప్పుడు అధికారం లేదని వాళ్ళు మాట్లాడుతుంటే బాగు చేద్దామని తెచ్చిన నిధులు





కూడా బకాయిల ఖాతాలోకి వెళ్లాయని నొసుగుతున్నారు. **అసలు ఏమైందంటే..** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నప్పటినుంచి ఈ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలంటూ డిమాండ్ పెరుగుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లా కలెక్టర్ ను పిలిపించి ఇండ్లను పరిశీలించి తాగునీరు, రహదారులు, పగిలిపోయిన తలుపులు, కిటికీల మరమ్మత్తు నిమిత్తం రూ. 7కోట్లు మంజూరు చేయించారు. గతంలో కాంట్రాక్టర్లకు బాకీ పడ్డ డబ్బులు గత ప్రభుత్వ హయాంలో చెల్లించకపోవడంతో వచ్చిన నిధులన్నీ బాకీల ఖాతాలోకి వెళ్లిపోయాయి. దీనితో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. దీనిపై మీడియా నిన్న అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ అది నిజమేనని ధ్రువీకరించారు. గత ప్రభుత్వం బిల్లులు సరిగ్గా చెల్లించకపోవడం వల్ల ఈ సమస్య ఎదురయిందని ఆయన అన్నారు. త్వరలో మరిన్ని నిధులు మంజూరు చేసి ఈ ఇండ్లను అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. **ఇదో చెత్త కథ..** ఇక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల విషయానికి వస్తే ఇవి నిర్మించి దాదాపు నాలుగేళ్లు దాటిపోవడంతో ఇండ్లు శిథిలావస్థకు చేరిపోతున్నాయి. మరోవైపు కొందరు ఆకతాయిలు, పోకిరీలు, అసాంఘిక శక్తులు అక్కడ తిష్ట వేయడంతో ఇళ్ల అద్దాలు తలుపులు ధ్వంసం చేస్తున్నారు. ఇండ్ల చుట్టూ చెత్త చెదారం పిచ్చిముక్కలు పేరుకుపోయాయి. ముఖ్యంగా ఇళ్లలో గత ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన వారు మాత్రమే ఉండాలి కానీ ప్రతి ఇంటికి ఎవరో ఒకరు తాళం వేసుకొని కబ్జాలు చేస్తున్నారు. అక్కడ ఎవరు ఉంటున్నారు ఏమో కూడా తెలియదు. స్థానికులకు కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలకు, ఇతరులకు ఈ ఇండ్లు కట్టబెట్టినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం దీనిపై అనేక సందర్భాల్లో కలెక్టర్ ద్వారా చర్చలు జరిపి సానుకూలంగా సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే శంకర్ కృషి చేశారు. ఇప్పటికే చాలామందికి కేటాయించిన ఈ ఇండ్ల విషయంలో ప్రత్యామ్నయం కనిపించకపోవడంతో అధికార పార్టీ నిశ్శబ్దం వహించింది. అనర్హులకు ఇండ్లు కేటాయించినట్లు అధికార పార్టీ నాయకులు ఆధారాలతో సహా చూపుతున్నారు. కానీ అధికారులు మాత్రం పై స్థాయిలో ఇలాంటి చర్యలు తీసుకోలేమని చేతులెత్తేస్తున్నారు. ఈ క్రమంలోనే అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసి ఇండ్లను పంపిణీ చేద్దామని ఎమ్మెల్యే శంకర్ ముందడుగు వేశారు 7 కోట్లు తెచ్చారు అయితే ఆ ఏడు కోట్లు కూడా బకాయిలకే సరిపెట్టడంతో ఏం చేయాలో పాలు పోక మీనా మేషాలు లెక్కిస్తున్నారు. ఇక ప్రశాంత్ నగర్ వద్ద ఈ పరిస్థితి ఉంటే సోలిపూర్ శివారులో కట్టిన ఇండ్లను చూస్తే వాంతులు చేసుకోక తప్పదు. మున్సిపాలిటీ నగర చెత్త మొత్తం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో పారబోస్తుండడంతో పరిస్థితులు ఘోరంగా మారాయి. ఇళ్లలో కూడా చెత్తాచెదారం నింపారు. ఎన్నిసార్లు చెప్పినా కూడా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు. మరోవైపు సోలిపూర్ గ్రామస్తులు కూడా నిత్యం ఈ కాలుష్యం వల్ల అనేక ఇబ్బందులు జబ్బులు ఎదుర్కొంటున్నారు. మొత్తానికి షాద్ నగర్లో డబుల్ బెడ్రూంలది ఓ చెత్త కథ అని అంటున్నారు. రాజ్యమా ఇప్పటికైనా ఇది చూసి ఉలిక్కిపడు..!

# సీజనల్ వ్యాధులు ప్రబల కుండా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

- క్షేత్రస్థాయిలో క్యాంపులను నిర్వహించాలి
- వైద్యులు అందుబాటులో ఉండాలి

**హన్మకొండ ఆగస్టు 13:** తెలంగాణా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్ బుధవారం పరకాల ఏరియా ఆసుపత్రిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిద్దాపూర్, వంగ పహాడ్ గ్రామాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏరియా ఆసుపత్రిలో, జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను గురించి, పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి లోని ఫీవర్ వార్డు ఎన్సిడీ క్లినిక్, ఫార్మసి విభాగం తనిఖీ చేశారు. అనంతరం సిద్దాపూర్ పిహెచ్సి మరియు పిఎచ్సీ పరిధి లోని వంగపహాడ్ గ్రామాన్ని సందర్శించి డెంగ్యూ కేసు నమోదైన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని డ్రైడే పాటించాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల






అధికారులు సమన్వయముగా ఉండాలన్నారు. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన పరిసరాల పరి శుభ్రత పైన అవగాహన కల్పించి డెంగీ, మలేరియా బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండాలని మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని స్కూల్లలో సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు పట్టణ ప్రాంతాలలో నీరు నిల్వ ప్రాంతాలలో, కాళీ ప్లాట్లలో నీరు నిలువ ఉండకుండా చూడాల న్నారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్పెషల్ ఆఫీసర్స్ తో పర్యవేక్షణ చేపిస్తున్నారని, మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటి కప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరం తరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, ఆకస్మిక సందర్శనలు చేయడం జరుగుతుం దన్నారు. జిల్లా వైద్యాధికారి డా.ఏ. అప్పయ్య, డిప్యూ టీ డైరెక్టర్ నాగా ర్జున, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, అడిషనల్ డిఎంహె చ్వో, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి మదన్మోహన్రావు డాక్టర్ శ్రీపాల్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కొరతతో అన్నదాత కుదేలు

### కొరతతో దిగుబడిపై తీవ్ర ప్రభావం

### యుద్ధ ప్రాతిపదికన యూరియా పంపిణీ చేయాలని డిమాండ్.



**ఉరవకొండ ఆగస్టు 13:-** యూరియా కొరత తో అన్నదాతలు కుదే లవుతున్నారు ఈనెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని తగినంత యూరియా సరఫరా చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి జై కిసాన్ ఫౌండేషన్ నాగమల్లి ఓబులేష్ ఈ మెయిల్ ద్వారా పంపినట్లు తెలిపారు. రైతులు ధాన్యం,వరి, మొక్కజొన్న లాంటి పంటలకు యూరియాను పైపాటుగా వాడుతారని, ఇలాంటి పరిస్థితుల్లో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తినా పంటల దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని, అలాంటి పరిస్థితి ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని నాగమల్లి ఓబులేష్ ఆందోళన వ్యక్తం చేశారు..గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరము మొక్కజొన్న పైరు ఎక్కువగా వేయటం వలన యూరియా అవసరం ఎక్కువగా ఉంది. ఈనెల యూరియా కోటాను పెంచవలసిందిగా కోరుతూ యూరియాను వేగవంతంగా సరఫరా చేయాలని జై కిసాన్ ఫౌండేషన్ నాగమల్లి ఓబులేష్ ఈ మెయిల్ సందేశం లో పేర్కొన్నారు.

# సెప్టెంబర్, 13న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్



**కర్నూలు ఆగస్టు 13:-** సెప్టెంబర్, 13న అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహింస్తాం అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి తెలిపారు. బుధవారంరాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనలు మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మున్సిపల్ , బ్యాంక్, పంచాయతీ,సచివాలయం, భూసేకరణ ఇతర సంబంధిత అధికారుల తో వచ్చే నెల సెప్టెంబర్ 13 జరుగ బోయే జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కోర్టులలో పెండింగ్ ఉన్న సివిల్ కేసులు, భూ సేకరణ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను సెప్టెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మరియు బ్యాంకు పంచాయతీ భూ సేకరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంఘాలలో ముగ్గురికి చోటు



**కడప రూరల్ ఆగస్టు 13:-** వైయస్సార్ కడప జిల్లా పశుసంవర్ధక శాఖ రాష్ట్ర సంఘాలలో ముగ్గురికి చోట రాష్ట్ర కార్యాలయం విజయవాడ నందు జరిగిన ఎలక్షన్స్ లో వైయస్సార్ కడప జిల్లా వాసులకు చోటు ఎస్ చాంద్ బాషా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్,వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ సర్వీస్ అసోసియేషన్ విజయవాడ టి వెంకటసుబ్బయ్య రాష్ట్ర సహాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ సర్వీస్ అసోసియేషన్ విజయవాడ ఎం గంగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ అసిస్టెంట్స్ అసోసియేషన్ విజయవాడ మన రాష్ట్ర సంఘాలలో మన పనిచేయుటకు ఎన్నికైనందుకు మన వైయస్సార్ కడప జిల్లా తరఫున వారికి శుభాకాంక్షలు మన సంఘం తరఫున తెలుపుతూ రాష్ట్ర సంఘాలలో క్రమశిక్షణతో ఉన్నతమైన భావాలతో జిల్లా సమస్యలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలుపుతూ వాటి పరిష్కారానికి చొరవ చూపాలని మన జిల్లా పరువు ప్రతిష్టలు కాపాడు తూ కొనసాగాలని తెలుపుతూ వారికి మరియొకసారి మన సంఘ సభ్యుల తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నాముఈ సందర్భంగా సదాశివయ్య విద్యాసాగర్ మనీ వెంకటసుబ్బయ్య సునీల్ వీరకుమార్ మహదేవ రమేష్ పెంచలయ్య, సాల్మన్ రాజు శ్రీనివాసులు మోహన్ సాయి తదితరులు పాల్గొన్నారు

# కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ

**కడప ఆగస్టు 13:-** పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల కౌంటింగ్ ఆగస్టు 14న నిర్వహించ నున్న నేపథ్యంలో బుధవారం కడప రిమ్స్ సమీపంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 30 మంది సూపర్వైజర్లు 60 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, ముగ్గురు అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారులకు కౌంటింగ్ ప్రక్రియ పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,జెడ్పీ సీఈవో రిటర్నింగ్ అధికారి ఓబులమ్మ, ఏ ఆర్ ఓ లు రంగస్వామి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన

**రాయచోటి ఆగస్టు 13:-** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ జావిద్ ఖాన్ ప్రధాన రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జావిద్ ఖాన్ మాట్లాడుతూ – ప్రస్తుత పోటీ ప్రధానమైన ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత లక్ష్యం స్పష్టంగా నిర్ణయించుకోవాలని సూచించారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి అంకితభావం, కృషి, పట్టుదల, ధనాత్మక ఆలోచన, అలాగే ఒత్తిడిని జయించే నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. మంచి నడవడికతో, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందడుగు వేస్తే ఎవరైనా తమ కలలను సాకారం చేసుకోవచ్చని తెలిపారు.టైమ్ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్




ఉద్యోగ అన్వేషణలో కీలక పాత్ర పోషిస్తాయని, భావవ్యక్తీకరణ నైపుణ్యం ద్వారా విషయాన్ని ఎదురుగా ఉన్న వారికి సంక్షిప్తంగా, స్పష్టంగా వివరించగలగడం విజయానికి మార్గం చూపుతుందని చెప్పారు. ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకోవడం మరియు నిరంతర అభ్యాసం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవడం అవసరమని సూచించారు.

అదేవిధంగా, ఇంటర్వ్యూ స్కిల్స్, తరచుగా అడిగే ప్రశ్నలు, వాటి సమర్థవంతమైన సమాధానాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ – కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్, అంకగణిత (Arithmetic) మరియు రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. కళాశాల డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని పూర్తిగా ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశాలను పెంపొందించుకోవాలని, ఉన్నత స్థానాలను అందుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని, కళాశాలలో నిర్వహించే ప్రతి అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పులివెందులకు రాక్షసి పాలన పోయింది

### ● రామరాజ్యం వచ్చింది: ఇంచార్జ్ మంత్రి సబితా ఆదినారాయణ రెడ్డి

**పులివెందుల ఆగస్టు 13:-** పులివెందులకు రాక్షసి పాలన పోయి రామరాజ్యం వచ్చిందని కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సబితమ్మ మరియు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి లు పేర్కొన్నారు బుధవారం ఉదయం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల ప్రాంతానికి స్వరాజ్యం వచ్చిందని రాజారెడ్డి రాజ్యాంగం పోయి రామరాజ్యం వచ్చిందని అని అన్నారు ప్రజలు స్వచ్ఛందంగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు ఎన్నడు లేని విధంగా పులివెందులలో ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం జరిగిందన్నారు వారి ఓటమి భయంతో రీపోలింగ్ కావాలని వారే నిర్ణయించుకుని ఎక్కడెక్కడ వారికి అన్యాయం జరిగిందో ఆ ప్రాంతాలలో రీపోలింగ్



కావాలని సంబంధిత అధికారులు అడగడం వారి అభ్యర్థన స్వీకరించి ఎన్నికల అధికారులు కూడా అచ్చువెల్లి మరియు కొత్తపల్లి గ్రామాలలో రీపోలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు ఇప్పుడు చూస్తే అక్కడ కూడా ప్రజాదరణ కూటమి ప్రభుత్వానికి ఉందని గ్రహించి ఈ పోలింగ్ ను బాయ్ కాట్ చేస్తున్నావని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రకటన ఇవ్వడం హీనమైన చర్య అని అన్నారు ఓటమి భయంతో ఈ నాటకాలు తప్ప ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదన్నారు వారి ఓటమిని జపించుకోలేక పోలీసు మరియు రెవిన్యూ అధికారులపై లేనిపోని నిందలు వేస్తున్నారన్నారు పులివెందుల చరిత్రలో ఈ విధంగా ప్రజాస్వామ్యంగా ఎన్నికల ఎప్పుడు నిర్వహించలేదని ఇప్పుడే నిర్వహించామని ఈ విషయాన్ని రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు స్వాగతించాయి అని అన్నారు వైయస్ కుటుంబం ఎలా రాజకీయం చేస్తుందో వారి రాజకీయ చరిత్ర ఏమిటో ఈ ప్రాంత ప్రజలకు బాగా తెలుసు వారు అందుకే ఈ ఎన్నికలలో వారికి బుద్ధి చెప్పారని ఇప్పుడే కాకుండా జరిగిన ఎన్నికలలో మా అభ్యర్థి విజయం తథ్యం అని అన్నారు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో కూడా కుటుంబ అభ్యర్థి కోసం మేము అందరం కలిసికట్టుగా పని చేస్తామని వారు పేర్కొన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి నైతిక విలువలు లేవు కాబట్టే ఇలాంటి రాజకీయాలు చేస్తున్నారన్నారు ఇప్పటికైనా బుద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేలుకొని ప్రజాస్వామ్యంలో నడుచుకోవాలని వారు పిలుపునివ్వడం జరిగింది

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ, అపహస్యం చేశారు

### ● ప్రస్తుతం వారి హవా సాగుతోంది ● మాకంటూ ఓ రోజు వస్తుంది అప్పుడు చూపిస్తాం మా తడాకా ఏంటో ● ఇప్పుడు జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికలు రద్దు చేయాలి ● కేంద్ర బలగాలతో తిరిగి ఈ ఉప ఎన్నికలు జరపాలి ● విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష

**కడప ఆగస్టు 13:-** ఈనెల 12వ తేదీన జరిగిన పులివెందల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో సాక్షాత్తు కలెక్టర్ సమక్షంలోనే దొంగ ఓట్లు టిడిపి నాయకులు వేసుకుంటున్న అధికారులు ఏం చేస్తున్నారని వైసీపీ కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష ప్రశ్నించారు. ఈ ఎన్నికలు చూస్తుంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ అపహాస్యం చేసినట్లు స్పష్టంగా కనిపిస్తుందని వారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వారి హవా సాగుతోందని, మాకంటూ ఒకరోజు వస్తుంది, అప్పుడు చూపిస్తాం మా తడాఖా ఏంటో అని వారు




హెచ్చరించారు. బుధవారం వైసీపీ కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలు చూస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అయినట్లు కనిపిస్తుందన్నారు. దేశ చరిత్రలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడు చూడలేదు అని వారన్నారు. టీడీపీ నేతల దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని ప్రజలు ఈ ఉప ఎన్నికల్లో చూశారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ నేతలు వందల మంది తిష్ట వేసారు, అయినా పోలీసులు ఏమీ పట్టించుకోకపోవడం చూస్తుంటే వారు పచ్చ కండువా కప్పుకొని అధికార పార్టీకి తొత్తులుగా మారినట్లు స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. ఓటు వేసేందుకు వస్తుం ప్రజలను భయబ్రాంతులకు గురి చేశారు, స్థానికులను సైతం వారి గ్రామాల్లో తిరగనివ్వలేదు అన్నారు. మంత్రి హోదాలో ఉన్న నాయకులే దగ్గరుండి రిగ్గింగ్ కు పాల్పడ్డారు అన్నారు. **డీఐజీ కోయ ప్రవీణ్ జడ్పీటీసీ స్థానానికి పోటీ చేసినట్లు ఉంది..** ఈ ఎన్నికల్లో వైసీపీతో పోటీగా టిడిపి కాదు నిలబడింది కోయ ప్రవీణ్ జడ్పిటిసి స్థానానికి పోటీ చేసినట్లు స్పష్టంగా కనబడుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. లోపల రిగ్గింగ్ జరుగుతుంది మహాప్రభో అంటే డీఐజీ కోయ ప్రవీణ్ పాటించుకోలేదన్నారు. కొన్ని బూత్ లలో అధికారులే దగ్గరుండి రిగ్గింగ్ చేశారన్నారు. జడ్పిటిసి ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూటమి నాయకులు అపహాస్యం చేశారన్నారు. ప్రజలు ఓటు వేయకుండా నాయకులే ఓటు వేసేలా కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. కలెక్టర్ సమక్షంలోనే దొంగ ఓట్లు వేస్తున్న కనీసం నిజమైన ఓటరు కాదా అని కూడా అడగలేని పరిస్థితి నెలకొందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం... ఈనెల 12వ తేదీన జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికలను రద్దుచేసి కేంద్ర బలగాలతో తిరిగి ఎన్నికలను నిర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# పౌర హక్కుల రక్షణ కోసం పాటుపడదాం

**కర్నూలు ఆగస్టు 13:-**బాల్య వివాహాలు మరియు చిన్న తనంలోనే ప్రెగ్నెన్సీ మరియు ఎస్సి ఎస్టి మరియు పౌర హక్కుల రక్షణ కోసం పాటుపడదాం అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి అన్నారు. బుధవారం రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి కర్నూలు జిల్లా న్యాయ సేవాసదన్ లో గవర్నమెంట్ లైన్ డిపార్ట్మెంట్ల లతో బాల్య వివాహాలు, మరియు చిన్న తనం లోనే ప్రెగ్నెన్సీ, మరియు ఎస్సి, ఎస్టి మరియు పౌర హక్కుల రక్షణ ను సమర్థవంతంగా అమలు చేయడం పై సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. జాతీయ న్యాయ



సేవాధికార సంస్థ గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు పథకం 2015 మరియు ఆదివాసీలు మరియు సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేసే పథకం 2025 పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సు లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాల డిస్టిక్ అండ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు పి. శాంతి కళ, ఆర్.వెంకటరమణ, కర్నూలు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయ, కర్నూలు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ బి. రాధిక, నంద్యాల గిరిజన సంక్షేమ శాఖ అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఈ. ఉసెనయ్య, నంద్యాల జిల్లా మహిళా పోలీస్ సిఐ పి. గౌతమి, కర్నూల్ మరియు నంద్యాల రెవిన్యూ మరియు దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తును స్వాగతించడం ఇండక్షన్ ప్రోగ్రామ్ 2కె25

**కడప ఆగస్టు 13:-** విద్యా నైపుణ్యం మరియు సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రముఖ కళాశాల అయిన కె.ఎస్.ఆర్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఆగస్టు 13, 2025న మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు తన ఇండక్షన్ ప్రోగ్రామ్ – 2025ని ఉత్సాహభరితమైన మరియు ఉత్తేజకరమైన వాతావరణంలో నిర్వహించింది. కొత్తగా చేరిన విద్యార్థులను కళాశాలలోకి స్వాగతించడం మరియు సంస్థ యొక్క దార్శనికత, విలువలు మరియు నాయకత్వాన్ని వారికి పరిచయం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ కార్యక్రమం స్వాగతోపన్యాసంతో ప్రారంభమైంది, ఈ కార్యక్రమానికి కె ఎస్ ఆర్ ఎం సి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. నాగేశ్వర ప్రసాద్ బీ కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. చంద్ర ఓబుల్ రెడ్డి బీ జిల్లా బాలల రక్షణ అధికారి బి.ఆర్. సుభాష్ యాదవ్బీ కడప అదనపు డిఎంహెచ్వో రవిబాబుబీ మరియు ముఖ్య అతిథి, ఎస్. బాబా ఫక్రోద్దీన్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్). వారి హాజరు కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను పెంచింది.III సంవత్సరం ఈసీఈ విద్యార్థిని భావన చేసిన ఆత్మీయ ప్రార్థన గీతం సమావేశానికి ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక ఆకర్షణను జోడించింది. తరువాత ప్రిన్సిపాల్ డాక్టర్ టి. నాగేశ్వర ప్రసాద్ గారు విద్యార్థులు మరియు అతిథులను ఉద్దేశించి ప్రసంగించారు, వారు ఫ్రెషర్లను స్వాగతించారు మరియు క్రమశిక్షణ, ఆవిష్కరణ మరియు పట్టుదల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.కందుల గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. చంద్ర ఓబుల్ రెడ్డి లో అందించబడిన సౌకర్యాలు మరియు అవకాశాలను ఉత్తమంగా




ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఆయన మాటలు కొత్త బ్యాచ్ విద్యా మరియు వ్యక్తిగత నైపుణ్యాన్ని కొనసాగించడానికి ప్రేరణనిచ్చాయి.ఇంకా, బి.ఆర్. జిల్లా బాలల సంరక్షణ అధికారి సుభాష్ యాదవ్ మరియు అదనపు డి ఎం హెచ్ ఓ రవిబాబు ప్రసంగిస్తూ, ముఖ్యంగా విద్యార్థి జీవితంలో మానసిక మరియు శారీరక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. వారి సందేశాలను ప్రేక్షకులు బాగా స్వీకరించారు మరియు ప్రశంసించారు.ముఖ్య అతిథి గౌరవనీయులైన ఎస్. బాబా ఫక్రోద్దీన్ చేసిన ప్రసంగం ఈ కార్యక్రమానికి ముఖ్యాంశంగా నిలిచింది, ఆయన నీతి, న్యాయం మరియు నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థులు తమ కెరీర్లతో పాటు వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడానికి మరియు సమాజానికి అర్థవంతంగా దోహదపడటానికి ఆయన ప్రేరేపించారు. కళాశాల యాజమాన్యం అతిథులను ఘనంగా సన్మానించిందినిర్వాహక కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, అందరు ప్రముఖులకు, విద్యార్థులకు మరియు సిబ్బంది సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ముగిసింది. జాతీయ గీతంతో కార్యక్రమం దేశభక్తి గీతంతో ముగిసింది.ఇండక్షన్ ప్రోగ్రామ్ 2025 విజయం వివిధ కోఆర్డినేటర్లు మరియు ఫ్యాకల్టీ సభ్యుల సమిష్టి కృషి ద్వారా సాధ్యమైంది. వన్ స్టాప్ సఖి సెంటర్ నుండి కోఆర్డినేటర్ శ్రీమతి అశ్విని, సమ్మిళిత భాగస్వామ్యాన్ని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషించగా, మహిళా రక్షణ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. రాధ, క్యాంపస్లో లింగ సున్నితత్వం మరియు భద్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ హాజరైన వారందరికీ హృదయపూర్వక ఆహ్వానాన్ని అందించారు. కల్చరల్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. వీర శంకర్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం మరింత సుసంపన్నం చేయబడింది, వీరి మద్దతు కార్యక్రమం అంతటా సాంస్కృతిక ఉత్సాహాన్ని మరియు సున్నితమైన సమన్వయాన్ని జోడించింది. వారి విలువైన సహకారాలు ఈ కార్యక్రమం కేవలం సమాచారంతో కూడినదిగా ఉండటమే కాకుండా, ప్రతి పాల్గొనేవారికి స్ఫూర్తిదాయకంగా మరియు చిరస్మరణీయంగా ఉండేలా చేసింది.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన పోలీసులు

- డిఐజి మాటలు నాగరిక ప్రపంచం తలదించుకొనేలా ఉంది
- రాష్ట్ర ఎన్నికల కమిషన్ కళ్ళు తెరవాలి
- ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తే ఎన్నికల కమిషన్ కు సిగ్గు పోతుంది
- చిత్త శుద్ధితో మళ్లీ ఎన్నికలు జరపాలి
- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి



**వేంపల్లె ఆగస్టు 13:-** ప్రజాస్వామ్యం బద్ధంగా జరగాల్సిన పులివెందుల రూరల్ మండల జడ్పీటీసీ ఎన్నికలు ప్రజాస్వామ్యం అపహాస్యం జరిగేలాగా పోలీసు అధికారులు నిర్వహించారని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని ఆయన స్వగృహంలో సతీష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల రూరల్ మండల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించారని మండిపడ్డారు. స్వతంత్ర అభ్యర్థి సైదాపురం సురేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రాము, హేమాద్రిపై టిడిపి పార్టీకి చెందిన కొంతమంది దాడులు చేశారని చెప్పారు. అలాగే కార్లపై పెట్రోల్ పోసి చంపాలని అనుకున్నారని తెలిపారు. అయితే దాడులు చేసిన వారిపై కేసులు పెట్టకుండా తమ పార్టీకి చెందిన వారిపైనే పోలీసులు కేసులు పెట్టడం చాలా దౌర్భాగ్యం అన్నారు. ఈ సంఘటనకు సంబంధించి డీఐజీ వెటకారంగా మాట్లాడారని చెప్పారు. పక్క పల్లెకు పత్తి వ్యాపారం చేసుకునేందుకు వెళ్లారా మేము లేకపోతే తలలు లేచేటివి అని ఒక ఉన్నత స్థాయి అధికారి మాట్లాడడం సిగ్గు చేటన్నారు. డీఐజీ మాట్లాడిన మాటలకు నాగరిక ప్రపంచం తలదించుకునేలా మారిందని చెప్పారు. పోలీసులంటే భయం ఉంటే ఈ సంఘటనలు జరిగేవి కావని అన్నారు. బయట నియోజకవర్గాల నుంచి వచ్చిన టిడిపి కార్యకర్తలు ఉప ఎన్నిక జరిగే గ్రామాలలో స్వైర విహారం చేశారని అయిన వారిని రూరల్ సీఐ, డీఎస్పీ, డిఐజి విచ్చలవిడిగా తిరగనించారని ఆరోపించారు. ఎప్పుడు జరగని సంఘటనలు నిన్న జరిగిన ఉప ఎన్నికల్లో జరిగినట్లు చెప్పారు. పోలీసులు వారికి కావలసిన వ్యక్తులను గెలిపించాలని అనుకుంటే ప్రజాస్వామ్యం అనేది ఎందుకు, ఎన్నికలు జరిపించడం ఎందుకని పోలీసులను, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఆయన ప్రశ్నించారు. 20 సంవత్సరాల కిందట నాటు తుపాకులు, బాంబులు, ఈటలు పెట్టుకొని ఎలక్షన్లు చేసే సంస్కృతి ఉండేదని కానీ ఇప్పుడు మళ్లీ ఆ సంస్కృతి తేవాలని పోలీసులే చూస్తున్నారని ఆరోపించారు. డిఐజి, డిఎస్పీ , సిఐ పనికిరాని వాళ్ళు అని ఎన్నికలు సజావుగా జరిపించేందుకు మిగిలిన పోలీసులకు ఏమైందని అన్నారు. ఇక్కడ ఉన్న నాయకునికి చెబుతున్న.. ఏదైతే చేయాలనుకున్నావో అదే నీకు శాపంగా మారుతుందని హెచ్చరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడ కళ్ళు తెరవాలని చెప్పారు. ఓటర్లను రానివ్వకుండా చేసి అన్ని బూత్ ల్లో టిడిపి కార్యకర్తలే ఓట్లు వేసుకొంటే రెండు పోలింగ్ బూత్ లోనే రీపోలింగ్ ఎన్నికలు పెడతారా అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తే ఎన్నికల కమిషన్ కు సిగ్గు పోతుందని చెప్పారు. ప్రజాస్వామ్యం కూడ బలహీన బడుతుందని వాటి వలన సామాన్య ప్రజలు నష్టపోతారు కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకొని తిరిగి రెండు జడ్పీటీసీ స్థానాలకు మళ్లీ ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో నమ్మకం కలిగేలా ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి సామాన్య పౌరుడు ఎటువంటి భయం, ఆందోళన లేకుండా స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా ఎన్నికల కమిషన్ పరిస్థితిని తీసుకొని రావాలని చెప్పారు. ఎన్నికల రోజున పోలింగ్ బూతుల వద్ద జరుగుతున్న అన్యాయాలను చిత్రీకరించేందుకు పత్రిక విలేకరులను అనుమతిచ్చారా అన్నారు. కలెక్టర్ ఏం చేస్తున్నావూ ఒక పోలింగ్ బూత్ ను మరొక గ్రామంలో ఏర్పాటు చేయడం సబబా అన్నారు. పోలీసులంటే తలదించుకునేటువంటి పరిస్థితులు వచ్చాయి అన్నారు. ఈ సమాజం ఎప్పటికి మర్చి పోదని చెప్పారు. ఒక పౌరుడిగా ఈ దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అనేటువంటి ఆకాంక్షిస్తూ ఉండేటువంటి ఒక సామాన్య భారతీయులుగా నేను ఈరోజు అడుగుతున్నాను అన్నారు. అన్యాయంతో గద్దెనెక్కలేమని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. చిత్త శుద్ధితో ఎన్నికల కమిషన్ మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దాదాపు 700 మంది పోలీసులను పెట్టి ఒక జడ్పిటిసి స్థానానికి ఎన్నికలు జరిపించడం సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యం నిలబడేందుకు ఎన్నికల కమిషన్ మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని ఆదేశాలు ఇస్తే ఎన్నికలు కమిషన్ పై ప్రజల్లో నమ్మకం పెరుగు తుందని చెప్పారు. చంద్రబాబు, లోకేష్ లు గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. ప్రజల హక్కులను లాకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. గ్రామాల్లో ఉన్న వారు గ్రామానికి వెలుపల ఉండాలి పరాయి గ్రామాల వాళ్లు మాత్రం గ్రామాల్లో తిష్ట వేసే విధంగా కల్పించడం పోలీసులకు సిగ్గుగా అని పింఛ లేదన్నారు. అన్యాయంతో, అక్రమాలతో నువ్వు గెలవాలంటే ఈ దేశంలో ఉన్న ప్రజలు ఒప్పుకోరని చెప్పారు. ఇలాంటి అసాంఘిక శక్తుల మీద ప్రజలు అందరూ తిరగబడ్డాలని చెప్పారు. రెండు జడ్పీటీసీ ఎన్నికలు ఒక ఫాల్స్ అన్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉండేలాగా పోలీసులు వ్యవహరించాలని కాని జడ్పీటీసీ ఎన్నికల్లో జరగలేదని చెప్పారు. మచ్చ రాకుండా ఉండేందుకు రెండు పోలింగ్ బూత్ ల్లో రీపోలింగ్ పెట్టడం అధికారులకు తగదని చెప్పారు.

# రీపోలింగ్ ఒక డ్రామా...

- కోర్టుకు చూపడానికే రీపోలింగ్
- పోలీసుల సహకారంతో దాడులు చేశారు
- స్లిప్పు లాక్కొని దొంగ ఓట్లు వేశారు
- ప్రజాస్వామ్యం ఖూనీ అయింది
- రీ పోలింగ్ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం
- మీడియా సమావేశంలో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల ఆగస్టు 13:-** జడ్పిటిసి ఉప ఎన్నికల రీపోలింగ్ ఒక డ్రామా అని, కోర్టును ఆశిస్తే చెప్పుకోవడానికి రీపోలింగ్ రెండు బూతులలో పెట్టడం జరిగిందని, 15 బూతులలో స్లిప్పులు లాక్కుని దొంగ ఓట్లు వేయడం జరిగిందని, ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఎన్నికలు, రీపోలింగ్ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని కడప పార్లమెంటు సభ్యుడు ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ తేదీ జరిగిన పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలు ఎలా జరిగాయో రాష్ట్రం మొత్తం చూశారు. ఇతర నియోజకవర్గాల నుంచి వందలాది మంది టీడీపీ వారు ఎలా బూత్లు ఆక్రమించారో అందరికీ తెలుసు. బుధవారం తెల్లవారు జామున 2 గంటలకు కేవలం 2 బూత్లలో మాత్రమే రీపోలింగ్ ప్రకటించారు. మేము స్పష్టంగా 15 బూత్లలో రీపోలింగ్ జరగాలని, కేంద్ర బలగాలతో ఎన్నిక జరపాలని మేము కోరాం. రాత్రికి రాత్రి కేవలం రెండు బూత్లలో రీపోలింగ్ అంటున్నారు. అసలు ఏజెంట్లను కూడా బూత్లోకి రానివ్వలేదు. అన్ని ఆధారాలు బయటకు వచ్చాయి.మహిళల ఓట్లను కూడా మగవాళ్లు వేసేశారు. కోర్టుకు ఆశ్రయిస్తామని ఈ రీపోలింగ్ డ్రామాను తెర మీదకు తెచ్చారు. మా స్టాండ్ 15 బూత్లలో రీపోలింగ్ జరపాలి. ఈ రెండు బూత్లలో జరుగుతున్న రీపోలింగ్ మేము బహిష్కరిస్తున్నాం. మొత్తం 15 బూత్లలో ప్రజాస్వామ అపహాస్యం అయ్యింది. మీడియాను కూడా అడ్డుకుని కెమెరాలు లాక్కున్నారు. గ్రామాల్లోకి వెళ్ళి ప్రజల్ని అడిగితే వాస్తవాలు బయటకు వస్తాయి. 15 బూతులలో వైసీపీ ఏజెంట్లను లేకుండా చేసుకుని జిల్లాలోని టిడిపి నాయకులు పులివెందులలో తిష్ట వేసి దొంగ ఓట్లు వేశారని, ఒక్క ఓటరు కూడా ఓటు వేయలేదు అన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగాకొత్త సంస్కృతిని తెరలేపిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. ఎక్కడైనా ఎన్నికలు జరిగినప్పుడు ఆ గ్రామము సంబంధించిన ఏజెంట్లు మధ్య ఘర్షణలు జరుగుతాయి కాని ఇలా బయట వ్యక్తులు వచ్చి చేయడం కొత్త ఆపరేషన్ బాబుదే అన్నారు. గ్రామాలలో లేకువై ప్రజలను అడిగితే వాస్తవాలు తెలుస్తాయి అన్నారు. కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామన్నారు.

## నోర్రిక్ మెన్స్ వేర్ షాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**యాదాద్రి ఆగస్టు 13:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నోర్రిక్ మెన్స్ వేర్ షాప్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్ యజమానులు భరత్, సాయిరాం, మహేష్ శుభాకాంక్షలు తెలిపారు.షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి షాప్ యజమానులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన ఎస్సై డి అశోక్ కు ఘన సన్మానం



**యాదాద్రి ఆగస్టు 13:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ ,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూరు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన డి అశోక్‌ను కలిసి శాలువాతో సన్మానించి శశిధర్ రెడ్డి ఫౌండేషన్ మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి, చాడ శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డప్పులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ కె శ్రీవాణి రవీందర్ రెడ్డి...



**కేసముద్రం ఆగస్టు 13:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం ధన్నసరి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కళాకారుల సభ్యులకు కీ శే . కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారి జ్ఞాపకార్థం తో డప్పులు పంపిణీ చేసిన స్థానిక మాజీ సర్పంచ్ , సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ దంపతులు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాకుబ్ రెడ్డి , ఎడ్ల రవీందర్ రెడ్డి , కొండ శ్రీను, యూత్ నాయకులు శ్రీకొండ శ్రీకాంత్ , ప్రశాంత్ రెడ్డి సోమా రాజేష్, పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గొంగిడి దంపతులు

**యాదాద్రి ఆగస్టు 13:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో గుండాల మండలం అంబాల మాజీ ఎంపిటిసి మహేష్ గౌడ్ సోదరుడి కుమారుడి జన్మదిన వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండి ఖలీల్, ముగల శ్రీనివాస్, గడ్డమిది మహొదయ్, బిఆర్ఎస్వీ మండల కన్వీనర్ దయాకర్,తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించండి

### పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ,ఆగస్టు 13:** జిల్లాలోని ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో కూడిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ నెల 27వ తేదీ జరిగే వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. పర్యావరణానికి హాని కలవకుండా రసాయనాలతో చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రసాయనాలతో చేసిన విగ్రహాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం వల్ల పర్యావరణానికి పెను నష్టం వాటితోందన్నారు. పిఓపి విగ్రహాల తయారీలో ఉపయోగించే జిప్సం సల్ఫర్ మెగ్నీషియం మరియు సీసం వంటి రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవి ఇవి సాధారణంగా నీటిలో త్వరగా కరగవని వాటి ప్రభావం మానవుల పైనే కాకుండా మొక్కలు మరియు జంతువులపై కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. రసాయనాలు కలిపిన నీటిలో ఊపిరితిత్తుల సమస్యలు, కంటి సమస్యలు మరియు మరణాలు కూడా సంభవిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు పిఓపి తో చేసిన వినాయక విగ్రహాలకు బదులు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలన్నారు.



**ఈనెల 25వ తేదీ 2 వేల వినాయక విగ్రహాలు పంపిణీ**

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నంద్యాల కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన కల్పిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, ఏఈఈ రామకృష్ణ, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జయంతి వేడుకలకు మంత్రి ఫరూక్‌కు ఆహ్వానం





**నంద్యాల , ఆగస్టు 13:**నంద్యాల స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న శ్రీకృష్ణ దేవాలయం నందు శ్రీ కృష్ణ భగవాన్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆగస్టు 16వ తేదీ శనివారం నిర్వహించే శ్రీ కృష్ణ జయంతి వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కు శ్రీకృష్ణ భగవాన్ సేవా సమితి సభ్యులు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రుడు , పార్థసారథి , మెట్ల శ్రీనివాసరావు , పృధ్వీరాజ్ యాదవ్ , హరి , ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దారుల ఆలేరు నియోజకవర్గ సన్నాహక సభ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ

**యాదాద్రి ఆగస్టు 13:**వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మొత్తం చేయూత పెన్షన్లన్నీ నాలుగువేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆలేరు పట్టణంలోని వై యన్ ఎస్ ఫంక్షన్ హాల్లో చేయూత పెన్షన్ దార్ల నియోజకవర్గ సన్నాహక సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు విహెచ్పీఎస్ నేత జాలపు సిద్దా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభకు విహెచ్పీఎస్ నేత లోడి ధనుంజయ్య గౌడ్ స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సభలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి పెన్షన్ కూడా పెరగలేదని అన్నారు. ముఖ్యమంత్రి పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్నాయని అన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టి వచ్చిన నాయకుడు , ప్రతిపక్ష నేత కేసిఆర్ గడీల నుండి పుట్టి వచ్చిన నాయకుడు , అందుకే పెన్షన్ దారుల పక్షాన వాళ్లు నిలబడడం లేదని అన్నారు. తాను గుడిసెలో పుట్టిన బిడ్డగా పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు. పెన్షన్లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 3 న హైదరాబాద్ లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఆలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి పెన్సన్ దారులు పెద్ద ఎత్తున కదలి వచ్చారు. ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి యస్ నాయకులు గుజ్జ అశోక్, బండ జహంగీర్, ఎండి ఉస్మాన్,మల్గా సత్తయ్య,ఒంటరి మహిళ, వృద్ధుల వితంతువుల, బీడీ కార్మిక సంఘం నాయకులు దాస్యపు కవిత, లక్ష్మి,అనిత,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, విహెచ్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎమ్మార్పియస్ తొలితరం నేత జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ, మైలారం జంగయ్య,ఆడెపు శ్రీనివాస్, బూడిద జానీ మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, సిరిపురం శ్రీనివాస్, జామ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, పుట్టల కిష్టయ్య, కందుల నర్సింగ్ రావ్,మైలారం రామకృష్ణ మాదిగ, బొర్రా నర్సింహ్మా, యాట చందు,బాషాబోయిన ఐలయ్య, హరి నాయక్,తదితరులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల , ఆగస్టు 13:** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు బుధవారం లక్ష 53 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా గోస్పాడు మండలం దేవగుంట్ల గ్రామానికి చెందిన పవన్ కుమార్ కు 1,25,000 , నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన పుల్లా రెడ్డి కి 28,000 రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది .. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం..

### కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే: జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు


### 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ,,

**కేసముద్రం ఆగస్టు 13:** ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమములో భాగంగా భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నుండి స్వామి వివేకానంద విగ్రహం వర కు 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ భారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమ అనంతరం మండల మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని. జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు మాట్లాడుతూకులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని . కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని పేర్కొన్నారు.స్వాతంత్ర స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఇంట త్రివర్ణ పతాకాన్ని ఆగస్టు 15వ తేదీన ఎగురవేయాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టడం స్వాతంత్ర దినోత్సవ ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచిందని అన్నారు. గడిచిన 78 ఏళ్లుగా అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ భారతదేశం ఎంతో ఘననీయమైన అభివఅద్ధిని సాధించిందని ఇదే ఒరవడితో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి,జిల్లాకార్యదర్శి రామడుగు వెంకటాచారి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి ,బోనగిరి ఉపేందర్, సీనియర్ నాయకులు,గాంధీ వెంకట్ రెడ్డి లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, మహమ్మద్ ఖాసిం మల్యాల రాములు , మండల నాయకులు ఎలబొయిన, కర్ణాకర్ , వెంకటేష్ , , జాతోత్ రమేష్, ,సింగంశెట్టి మధుకర్, బనోత్ సంపత్, వెంకటగిరి వెంకన్న, కంచు సురేందర్, జుజ్జూరు వీరభద్ర చారి, జాటోత్ గణేష్, ఇండ్ల వెంకన్న, తడిశెట్టి కరుణాకర్, గుంజ శ్రీనివాస్ రావు,బెజ్జం సురేష్, పల్సర్ రవీందర్ గౌడ్, బొల్లోజు వీరన్న చారి, కొడకండ్ల సంపత్ రెడ్డి,ఉపేందర్,పాల్గొన్నారు.



# మానవతా విలువలకు నిదర్శనంగా రాయికల్ శ్రీనివాస్ సహాయం

### - గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ బాధిత కుటుంబాని పరామర్శ ఆర్థిక సహాయం



**షాద్ నగర్, ఆగస్టు 13:**రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలంలోని రాయికల్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల యాదయ్య నిన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్, ఈ రోజు యాదయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, వారి ఆర్థిక సమస్యలను కొంత మేర తగ్గించే ఉద్దేశంతో శ్రీనివాస్ తన వ్యక్తిగతంగా రూ.5,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రజలకు ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎర్రోళ్ల యాదయ్య, కృష్ణయ్య, చాకలి యాదయ్య, సంద వేణు, సత్యం, శ్రీకాంత్, బాలు, సందీప్, సతీష్, శ్రీకాంత్, రాఘవేందర్, చిన్నయ్య, సురేష్, వంశీ, బన్నీ మరియు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత

**యాదాద్రి ఆగస్టు 13:** తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సహకారంతో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బోయిని సత్తయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బండారి శ్రీను,రమేష్ నాయక్, కొట్ట శ్రవణ్, వలపు కనకయ్య, కొక్కొండ పోచయ్య, గుండబోయిన కరుణాకర్, తదితరులు ఉన్నారు.

# తాగుట్ల ఫస్ట్

### - మద్యం వినియోగంలో తెలంగాణ టాప్

**యాదాద్రి ఆగస్టు 13:** తెలంగాణ రాష్ట్రం మద్యం వినియోగంలో దేశంలోనే రాష్ట్రం టాప్లో నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో ఒక వ్యక్తి సగటున ఏడాదికి విదేశీ మద్యం, బీరు కోసం రూ.3,061 ఖర్చు చేస్తున్నట్లు ఎన్ఐపీఎఫ్పీ స్టడీలో తేలింది. జాతీయ సగటు రూ.486 ఉండటం గమనార్హం. అలాగే రాష్ట్రంలోని అర్బన్ ప్రాంతాల్లో సిగరెట్ల కోసం యావరేజ్ గా ఏడాదికి రూ.624 ఖర్చు చేస్తున్నారు. మరోవైపు వార్షిక వ్యక్తిగత వినియోగ ఖర్చులో సిక్కిం (రూ.1,45,261) అగ్రస్థానంలో ఉంది.



# పార్లమెంట్ సమావేశాలు ఎందుకు

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృథా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో



అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్‌ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జివిస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్దతి మారాలి.

# ఓట్ల చోరీపై ఆగని విపక్షాల పోరు


బీహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్), ఓట్ల చోరీపై కాంగ్రెస్‌తోసహా 'ఇండియా' కూటమి నేతలు నిరంతర పోరాటం సాగిస్తున్నారు. ఈ మేరకు సోమవారం ర్యాలీగా బయలుదేరిన నేతలను పోలీసులు అడ్డుకుని ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్, శివసేన నేత సంజయ్ రౌత్ సహా 29 మంది ఎంపిలను అదుపులోకి తీసుకుని తరువాత విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. ఓట్ల చోరీపై ప్రారంభమైన భారీ ప్రజా ఉద్యమంలో గడచిన 24 గంటల్లోనే 15 లక్షల మంది మద్దతుగా తమ ధ్రువీకరణ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడం, అలాగే 10 లక్షల మిస్ కాల్స్ రావడం ఈ ఉద్యమానికి మద్దతు విశేషంగా పెరుగుతుందనడానికి సంకేతం.మంగళవారం కూడా ఈ పోరు కొనసాగింది. పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడడంతో పార్లమెంట్ వెలుపల కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీతో సహా పలువురు ప్రతిపక్ష నేతలు 'మింతాదేవి' అనే బీహార్ ఓటరు ఫోటోతో ఉన్న టీషర్టులు ధరించి నిరసన నిర్వహించారు. బీహార్ ఓటరు మింతాదేవి వయసు 124 ఏళ్లుగా ఓటరు ఐడి కార్డులో ముద్రించి ఉండడం ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా తయారీలో అక్రమాలు జరిగాయనడానికి సాక్షంగా విపక్షాలు నినాదాలు చేశారు. ప్రపంచంలోనే అత్యంత వృద్ధ వ్యక్తి వయసు కంటే మింతాదేవి వయసే ఎక్కువని రాహుల్ వ్యాఖ్యానించారు. కేంద్ర ఎన్నికల సంఘం తన పని తాను సక్రమంగా చేయడం లేదని, దీని తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని, కానీ ఎన్నికల కమిషన్ దీన్ని తుంగలో తొక్కిందని, ఇది రాజ్యాంగానికి విఘాతమని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. బిజెపి, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గత కొద్ది రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్నారు. 'ప్రజాస్వామ్యం వినాశనమైంది' అన్న నినాదంతో ఆయన ఇండియా కూటమి నేతలకు ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఒక వెబ్ పేజీని ప్రారంభించారు. అవకతవకలు గుర్తిస్తే ఈ వెబ్ పేజీకి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్ వెలుపల మీడియాతో లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ గత ఏడాది కర్ణాటక, మహారాష్ట్రల్లో బిజెపితో కలిసి ఓట్ల చోరీ చేసిన ఎన్నికల కమిషన్ ఈ ఏడాది చివర్లో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీకి ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో సన్నద్ధమవుతోందని ఆరోపించారు. ఒకటి రెండు సీట్లలో కాకుండా చాలా సీట్లలో ఓట్ల చోరీ జరుగుతోందని, ఇది ఒక పద్ధతిలో జాతీయ స్థాయిలో జరుగుతోందని విమర్శించారు. ఇదంతా ఎన్నికల కమిషన్‌కు తెలుసనీ, గతంలో దీనికి ఆధారాలు లేవనీ,



ఇప్పుడు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ పోరు మరో మలుపు తిరిగింది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నందున లోక్‌సభ ఎన్నికలు మళ్లీ నిర్వహించాలని డిమాండ్ విపక్షాల నుంచి వస్తోంది. తప్పుల ఓటర్ల జాబితా ఆధారంగా బిజెపి అధికారం లోకి వచ్చిందని, ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షాలు ఆ విధంగానే ఎన్నికయ్యారని, అందువల్ల లోక్‌సభను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం తృణమూల్ కాంగ్రెస్ ఎంపి అభిషేక్ బెనర్జీ డిమాండ్ చేశారు.గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ల్లో ఓటర్ల జాబితాలు సరిగ్గానే ఉన్నాయని, బెంగాల్, బీహార్‌లో మాత్రమే తప్పుగా ఉన్నాయని ఇసి చెప్పడం అనుమానాలను తావిస్తోంది. ఎస్‌ఐఆర్‌ను నిర్వహించాలనుకుంటే ముందుగా లోక్‌సభను రద్దు చేయాలని, ఆ తరువాత దేశవ్యాప్తంగా ఎస్‌ఐఆర్‌ను నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు మంగళవారం కూడా విచారణ చేపట్టింది. బీహార్‌లో ఓ నియోజక వర్గంలో 12 మంది చనిపోయారని ఇసి పేర్కొందని, కానీ వారు బతికే ఉన్నారని ఆర్‌జెడి నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు మరో సందర్భంలో బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్టు ప్రకటించినట్టు బయటపడింది.అయితే ఎన్నికల కమిషన్ మాత్రం ఇది కేవలం ముసాయిదా జాబితా కావడం వల్ల ఈ తప్పిదాలను సరిదిద్దవచ్చని చెప్పింది. ఈ సందర్భంగా వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం సూచించడం గమనార్హం. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు, గతంలో నమోదైన మరణాల సంఖ్య, ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య తదితర వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతోపాటు స్వయంగా ఓటరు ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మొదట సూచించిన సంగతి తెలిసిందే. కానీ అప్పటికే సవరణ ప్రక్రియ పూర్తిచేసి ఆగస్టు 1న ముసాయిదా జాబితాను ఎన్నికల కమిషన్ ప్రచురించింది. సవరణ ప్రక్రియకు ముందు బీహార్‌లో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లు ఉండగా, ముసాయిదా జాబితాలో 7.24 కోట్లకు సంఖ్య తగ్గింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30 న తుది జాబితా విడుదల కానుంది.

# జనచైతన్యంతోనే జవాబుదారీ పాలన

భారత రాజ్యాంగ ప్రవేశిక (పీఠిక)లో, ప్రాథమిక హక్కులలో, ఆదేశిక సూత్రాలలో విద్య, –వైద్యం,– ఆరోగ్యానికి సంబంధించిన రాజ్యంగ రక్షణలు ఉన్నాయి. 1993 సంలో ఉన్ని క్రిష్ణన్ V/S స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీం కోర్టు 14 సంవత్సరాల బాలబాలికలు విద్య పొందటం అనేది భారత రాజ్యాంగంలోని జీవించే హక్కు (21వ, అధికరణం)లో ఇమిడి ఉన్న ప్రాథమిక హక్కుగా పేర్కొన్నది. 86వ రాజ్యాంగ సవరణ చట్టం (2002) ద్వారా విద్యా హక్కును 21 'ఎ' అధికరణంగా ప్రాథమిక హక్కుల జాబితాలో పొందుపరిచారు. ఆదేశిక సూత్రాలలోని 45వ అధికరణం ప్రకారం ఆరు సంవత్సరాలలోపు బాలలకు ప్రారంభ శిశుసంరక్షణ విద్య కల్పించాలి. 350 'ఎ' అధికరణం కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ప్రాథమిక విద్య కోసం కృషిచేయాలని చెబుతుంది. 11వ షెడ్యూల్ వైద్య విద్య, ప్రాథమిక, ఉన్నత స్థాయి విద్యలు, పేదలకు విద్యా సౌకర్యాలు, వృత్తి విద్య శిక్షణల గురించి వివరిస్తుంది. విద్య–, వైద్యం రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలోని అంశాలు. వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చేసి అమలు పర్చడానికి వీలుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య–, వైద్య మంత్రిత్వశాఖలను ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు విద్య–, వైద్య–, ఆరోగ్య సేవలను అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ అంతంత మాత్రంగానే అందుతున్నాయి. సరైన వసతులు లేకపోవడం, కావల్సిన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించకపోవడం, సిబ్బంది కొరత, ఉద్యోగుల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి, నిధుల కొరత, తదితర సమస్యలతో ప్రభుత్వ విద్య, –వైద్య రంగాలు/ సంస్థలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయి.ప్రైవేట్, కార్పొరేట్ రంగంలో బహుళ అంతస్తులలో నడుస్తున్న విద్య–, వైద్యం కోటాను కోట్ల రూపాయలను సంపాదించే అత్యంత లాభసాటి వ్యాపారంగా, మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. కార్పొరేట్ కాసుల వైద్యాన్ని భరించలేని గ్రామీణ ప్రజలు ఏ దిక్కు లేనప్పుడు దేవుడే దిక్కు అన్నట్లు దేవుడి మీద భారం వేసి రోజులు లెక్కపెడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. నిరక్షరాస్యులైన దళితులు, గిరిజనులు, బహుజనులకు విద్య–, వైద్య సదుపాయాలు అందకపోవడం మూలంగా దేవుడు రోగాలు నయం చేస్తాడని చెబుతున్న మత బోధకుల మాటలకు ఆకర్షితులై ఎక్కువ మంది ప్రజలు మూఢ నమ్మకాలను, అంధవిశ్వాసాలను బలంగా/ గుడ్డిగా నమ్ముతున్నారు. గిరిజన తండాలు, కోయ గూడాలు, గ్రామీణ ప్రాంతాల పేదప్రజలు అనివార్యంగా ఈ రకమైన చర్యల వైపు నెట్టివేయబడుతున్నారు. ఈ పాపం పాలకులదే. విద్య–, వైద్యం–, ఆరోగ్యం ప్రాథమిక హక్కులలో ఒకటైన జీవించే హక్కు (21వ అధికరణం)లో అంతర్భాగమైనప్పటికీ ఆచరణలో రక్షణ కరువైన ప్రాథమిక హక్కుగానే మిగిలిపోతుందనేది నగ్నసత్యం. విద్య–, వైద్యం–, ఆరోగ్యం ప్రాథమిక హక్కులలోనే కాదు మానవ హక్కులలోను అంతర్భాగమే. సుప్రీం కోర్టు అనేక సందర్భాలలో విద్య–, వైద్యాన్ని సేవలుగానే నిర్వహించాలి తప్ప వ్యాపార ధోరణితో నిర్వహించి తద్వారా వచ్చిన లాభాలతో మరో చోట సంస్థలను నిర్వహించరాదని స్పష్టం చేసింది.కార్పొరేట్ యాజమాన్యాలు విద్య–, వైద్య రంగాలలో పరిధులు, పరిమితులు దాటి, ఎల్లలులేని వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్వహిస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ చేష్టలుడిగిన ప్రభుత్వాలు ఉద్దేశపూర్వక ఉపేక్షను ప్రదర్శిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట ఊదరగొడుతున్న ప్రభుత్వాలు సంపన్నుల జేబులు నింపడానికి పోటీపడుతున్నాయి. ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యా హక్కు చట్టం (2009) పూర్తిగా లోపభూయిష్టమైనది. ప్రైవేటు విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీన పర్చే విధంగా ఈ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం ప్రకారం మన దేశంలో 6–14 సంవత్సరాల వరకు ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యను అందించాలి. దీని ప్రకారం 1 నుండి 8వ తరగతి వరకు మాత్రమే వర్తిస్తుంది. సెకండరీ, మాధ్యమిక, ఉన్నత విద్యను ఈ చట్టం




పూర్తిగా వదిలేసింది.అంతే గాక 1వ తరగతి కన్నా ముందున్న పూర్వ ప్రాథమిక విద్యను కూడా ఈ చట్టంలో పేర్కొన లేదు. ఈ చట్టంలో పేర్కొన్నట్లు 1– 5 తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులు సరైంది కాదు. 1: 30 ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య సరైంది కాదు. 1– 5 తరగతులలో 5 తరగతుల వరకు 18 సబ్జెక్టులు, 40 పీరియడ్లు ప్రతి రోజు నిర్వహించాలి. అంతేగాక పూర్వ ప్రాథమిక విద్య (ఎల్‌కెజి, యుకెజి) నేర్పించాలి. వ్యాయామం, ఆటలు నేర్పించాలి. ఇదంత ఒక్కరో, ఇద్దరో ఉపాధ్యాయులతోని సాధ్యమయ్యే పనికాదు. కనీసం 7 గురు ఉపాధ్యాయులు ఉంటే కానీ సాధ్యం కాదు. ఈ చట్టం ప్రకారం ప్రతి యేటా 25% మంది ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే పేద విద్యార్థులను ప్రైవేటు విద్యా సంస్థలల్లో చేర్పించాల్సి ఉంది. ఇది కనుక అమలైతే నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వ విద్యార్థుల సంఖ్య సున్నకు చేరుతుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడానికి పాలక వర్గాలకు మార్గం సులువవుతుంది.ఇదో రకంగా పేద ప్రజలకు విద్యను దూరం చేసే కుట్రలో భాగమే. ఈ చట్ట నిబంధనలతో విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటు రంగాలకు అప్పజెప్పి ప్రభుత్వాలు చేతులు దులుపుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. ఇటీవల కాలంలో అధిక ధనార్జన కలిగిన కార్పొరేట్ విద్య–, వైద్య సంస్థల అధిపతులు, ప్రజాప్రతినిధుల రూపంలో చట్టసభలలోకి ప్రవేశించడం, మంత్రి పదవులు చేపట్టడం సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఈ రకమైన పరిణామం రాజ్యంగ స్ఫూర్తిని సమూలంగా దెబ్బతీస్తుంది. ప్రజాస్వామిక, రాజ్యాంగ విలువలపట్ల ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది.విద్య, వైద్యం, ఆరోగ్యం ప్రజల ప్రాథమిక హక్కుగా శాసనాలు రూపొందించడంలో, వాటిని అమలు పరచడంలో పార్లమెంటు ఆయా రాష్ట్రాల శాసన సభలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం, న్యాయ వ్యవస్థలు నిర్లిప్త వైఖరి అవలంబిస్తూ రాజ్యాంగాన్ని, శాసనాలను రాతలకే పరిమితం చేస్తున్నాయి. శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల ఈ రకమైన వైఖరి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు. ప్రాథమిక హక్కుగా పేర్కొంటున్న విద్య, వైద్యం, ఆరోగ్యం అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు చేరేలా ప్రజలను చైతన్యం చేస్తూ, ప్రజాపోరాటాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామికవాదులు, కవులు, కళాకారులు, మేధావులు, పౌర సమాజంపై ఉంది. జనచైతన్యంతోనే జవాబుదారీ పాలన ఏర్పడుతుంది. జవాబుదారీ పాలనలోనే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన, సమానమైన విద్య, వైద్యం, ఆరోగ్యం అందుతుంది.–

**విశ్వ జంపాల 77939 68907**

# టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం

## పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్

టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం ఎదుర్కొన్నామని పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ అన్నాడు. ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోవడం తమ విజయవకాశాలను దెబ్బతీసిందని చెప్పాడు. వెస్టిండీస్ బ్యాటర్ షై హోప్ పవర్ హిట్టింగ్ తమను కోలుకోలేకుండా చేసిందన్నాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా మంగళవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో వెస్టిండీస్ 202 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో 34 ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌పై మూడు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. షైహోప్(94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్‌లతో 120) సెంచరీతో రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/72), అబ్రర్ అహ్మద్(2/34) రెండేసి వికెట్లు తీయగా.. సయీమ్ ఆయుబ్, మహమ్మద్ నవాజ్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం పాకిస్థాన్ 29.2 ఓవర్లలో 92 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. సల్మాన్ అఘా(30), మహమ్మద్ నవాజ్(23 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పాకిస్థాన్ జట్టులో మొత్తం ఐదుగురు బ్యాటర్లు.. సయీమ్ ఆయుబ్(0), అబ్దుల్లా షఫీక్(0), మహమ్మద్ రిజ్వాన్(0), హసన్ అలీ(0), అబ్రర్ అహ్మద్(0) డకట్‌గా వెనుదిరిగారు. బాబర్ ఆజామ్(9)కూడా నిరాశపర్చాడు. వెస్టిండీస్ బౌలర్లలో జైడెన్ సీల్స్(6/18) ఆరు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. గుడకేష్ మోతీ(2/37) రెండు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బాబర్ ఆజామ్.. బ్యాటింగ్ వైఫల్యం కొంపముంచిందన్నాడు. 'ఈ పిచ్‌పై వరుసగా ఇది మూడో మ్యాచ్. ఈ విషయం మాకు తెలుసు. ఈ మ్యాచ్‌లో మేం 40 ఓవర్ల పాటు బాగా ఆడాం. వెస్టిండీస్‌ను 220 పరుగులకు కట్టడి చేయగలమని భావించాం. మా బ్యాటింగ్ మెరుగ్గా ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ఈ గెలుపు క్రెడిట్ షై హోప్‌దే. మా వ్యూహాలను సరిగ్గానే అమలు చేశాం. కొన్ని ఎడ్జ్‌లు మాకు కలిసి రాలేదు. కానీ షై హోప్ పవర్ హిట్టింగ్ మాత్రం అసాధారణం. మాకు ఐదుగురు బౌలర్లు లేరని మీరు విమర్శించవచ్చు. కానీ, సైమ్, సల్మాన్ బౌలింగ్ చేయగలరు. అబ్రార్‌తో ఆలస్యంగా బౌలింగ్ చేయించాలనుకున్నాను. కానీ వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటింగ్ వల్ల అతనితో బౌలింగ్ వేయించడం కుదరలేదు. సీల్స్ మమ్మల్ని కట్టడి చేశాడు. ఈ మ్యాచే కాదు ఈ సిరీస్ ఆసాంతం రాణించాడు. ఆరంభంలోనే మూడు కీలకమైన వికెట్లు కోల్పోయాం. అదే మా పతనాన్ని శాసించింది.'అని రిజ్వాన్ చెప్పుకొచ్చాడు.



# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ సత్తా...

## ● టాప్ 2లోకి రోహిత్ శర్మ

టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఒక స్థానం మెరుగుపర్చుకొని రెండో ప్లేస్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం హిట్‌మ్యాన్ 756 రేటింగ్స్‌తో రెండో స్థానంలో కొనసాగడం విశేషం. యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 784 రేటింగ్ పాయింట్స్‌తో గిల్ టాప్‌లో ఉండగా, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 736 రేటింగ్స్‌తో నాలుగో ప్లేస్‌లో ఉన్నాడు. ఇలా టాప్ 2 ర్యాంకులు మనోళ్లవే కాగా, టాప్ 5లో ముగ్గురు టీమ్ఇండియా బ్యాటర్లు ఉండడం విశేషం. అయితే 2025 ఐపీఎల్ తర్వాత రోహిత్ ఇప్పటిదాకా బరిలోకి దిగలేదు. రోహిత్ ఆఖరి మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడాడు. అప్పట్నుంచి మళ్లీ టీమ్ఇండియా వన్డేలు ఆడలేదు. అయినప్పటికీ హిట్ మ్యాన్ ఒక స్థానం మెరుగుపర్చుకోవడం విశేషం. ఇప్పటిదాకా ఆ స్థానంలో ఉన్న పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ రీసెంట్‌గా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఫెయిల్ అయ్యాడు. మూడు మ్యాచ్‌ల్లో కేవలం 56 పరుగులే చేశాడు. దీంతో బాబర్ 751 రేటింగ్స్‌తో మూడో స్థానానికి పడిపోయాడు.



# పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విండీస్

## 2-1తో మూడు వన్డేల సిరీస్ విండీస్ వశం



వెస్టిండీస్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో వన్డేలో 202 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లకు 294/6 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. 29.2 ఓవర్లలో 92 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో విండీస్ 2-1తో మూడు వన్డేల సిరీస్‌ను దక్కించుకుంది. సొంతగడ్డపై జరిగిన ఈ సిరీస్‌లో విండీస్ సత్తా చాటింది. సిరీస్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడినప్పటికీ, తర్వాత రెండు వన్డేల్లో పుంజుకొని అద్భుత విజయాలు నమోదు చేసింది. దీంతో 34 ఏళ్ల తర్వాత తొలిసారి పాకిస్థాన్‌పై వెస్టిండీస్ వన్డే సిరీస్ నెగ్గింది. దీంతో విండీస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. కాగా, వెస్టిండీస్ చివరిసారిగా 1991లో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది. కాగా, ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 120 పరుగులు చేశాడు. ఎడాపెడా బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో వెస్టిండీస్ మంచి స్కోర్ 294-6 చేసింది. అనంతరం 295 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్‌ను విండీస్ బౌలర్లు ఆటాడేసుకున్నారు. ఏకంగా ఐదుగురు బౌలర్లు డకౌట్ అయ్యారు. ఇందులో కెప్టెన్ రిజ్వాన్ (0) సున్నాకే ఔట్ అవ్వగా, బాబర్ ఆజమ్ (9) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్‌లో పాక్ 92 పరుగులకే ఆలౌట్ అవ్వడంపై సోషల్ మీడియాలో ఆజట్టుపై ట్రోల్స్ వస్తున్నాయి. వెస్టిండీస్ జట్టులో హోప్ ఒక్కడే 120 రన్స్ చేయగా, పాక్ జట్టు మొత్తం కలిసి 92 పరుగులే చేసిందని పాక్‌ను నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఈ లెక్కన హోప్ ఒక్కడే పాక్‌పై 28 రన్స్‌తో నెగ్గాడంటూ కామెంట్లు చేస్తున్నారు. విండీస్ బౌలర్ జెయిడెన్ సీల్స్ ఈ మ్యాచ్‌లో ఆదరగొట్టాడు. ఈ ఒక్కడే 6 వికెట్లు నేలకూల్చి పాక్ పతనాన్ని శాసించాడు. టాప్ 4 వికెట్లు సీల్స్‌కే పడ్డాయి. ఓపెనర్లు సైమ్ ఆయూబ్ (0), అబ్దుల్లా (0) ఇద్దర్నీ సీల్స్ డకౌట్‌గా పెవిలియన్ పంపాడు. అనంతరం రిజ్వాన్, బాబర్ ను కూడా ఔట్ చేసి విండీస్‌కు బ్రేక్ ఇచ్చాడు. చివర్లో నసీమ్ షా, హసన్ అలీ వికెట్లు కూడా కూల్చాడు. ఇలా సీమ్స్ ఆరు వికెట్లతో సత్తా చాటగా, గుడాకెశ్ 2, రోస్టన్ చేజ్ 1 వికెట్ దక్కించున్నారు. పాక్ జట్టులోని ఇద్దరు అనుభవజ్ఞులైన బ్యాటర్లు బాబర్ ఆజామ్, మహ్మద్ రిజ్వాన్ ఫెయిల్ అయ్యారు. రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ 23 బంతుల్లో 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీంతో ఈ ఇద్దరిపై సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎక్కువయ్యాయి. మూడో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో వెస్టిండీస్ ఇంత పెద్ద స్కోరును చేరుకోవడంలో కెప్టెన్ షాయ్ హోప్ కీలక పాత్ర పోషించాడు. అతను బ్యాటింగ్‌తో తన జట్టును ముందుండి నడిపించాడు. షాయ్ హోప్ సెంచరీ చేశాడు. ఇది వన్డే క్రికెట్‌లో అతనికి 18వది, పాకిస్తాన్‌పై అతని రెండవ సెంచరీ. షాయ్ హోప్ కేవలం 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో అజేయంగా 120 పరుగులు చేశాడు. కెప్టెన్ హోప్ విధ్వంసక బ్యాటింగ్ కారణంగా, మొదటి 42 ఓవర్లలో 6 వికెట్లకు 185 పరుగులు చేసిన వెస్టిండీస్ జట్టు చివరి 8 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 109 పరుగులు జోడించింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు 295 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. నేటి క్రికెట్ యుగంలో ఈ లక్ష్యం అసాధ్యం కాదు. కానీ, వెస్టిండీస్‌పై దానిని ఛేదించడంలో పాకిస్తాన్ చాలా కష్టపడింది, మొత్తం జట్టు కలిసి 100 పరుగులు కూడా చేయలేకపోయింది, ఆ లక్ష్యాన్ని చేరుకోవడం గురించి చెప్పనక్కర్లేదు. మూడవ వన్డేలో, పాకిస్తాన్ జట్టు 92 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో 202 పరుగుల తేడాతో గెలిచింది. ఇది పరుగుల పరంగా పాకిస్తాన్‌పై అతిపెద్ద ఓటమిగా నిలిచింది. ఈ సందర్భంలో, 2015లో క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన వన్డేలో 150 పరుగుల తేడాతో ఓడిపోయిన రికార్డును అది బద్దలు కొట్టింది. వన్డే క్రికెట్‌లో వెస్టిండీస్ 200ం పరుగులు సాధించి విజయం నమోదు చేయడం ఇది నాల్గవసారి. కెప్టెన్ షాయ్ హోప్ బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను దెబ్బతీయడంలో కీలక పాత్ర పోషించగా, జేడెన్ సీల్స్ బంతితో విధ్వంసం సృష్టించాడు. అతను ఒంటి చేత్తో పాకిస్తాన్ జట్టులో సగం మందిని పెవిలియన్ చేరాడు. అతను 7.2 ఓవర్లలో 18 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. పాకిస్తాన్‌తో జరిగిన మూడో వన్డేను వెస్టిండీస్ గెలవడమే కాకుండా, సిరీస్‌ను కూడా గెలుచుకుంది. ఈ విధంగా, వెస్టిండీస్‌పై వన్డే సిరీస్‌ను కోల్పోకుండా 34 ఏళ్లుగా పాకిస్తాన్ నెలకొల్పిన రికార్డును మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్సీలో బద్దలు కొట్టింది. 1991 తర్వాత పాకిస్తాన్‌పై వెస్టిండీస్ తన తొలి వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ శతాబ్దంలో అంటే 2000 తర్వాత ఏ ఫార్మాట్‌లోనైనా పాకిస్తాన్‌పై వెస్టిండీస్ సాధించిన తొలి సిరీస్ విజయం కూడా ఇదే కావడం గమనార్హం.

# మాజీ క్రికెటర్ రైనాకు ఈడీ సమన్లు

## ● ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ స్కామ్‌లో ఆరోపణలు



టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనాకు షాక్ తగిలింది. బెట్టింగ్ ప్రమోషన్లకు సంబంధించి ఈడీ నుంచి అతనికి సమన్లు అందాయి. బుధవారం ఆఫీస్ కు హాజరు కావాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకుని, మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా ఈ బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై ఆరోపణలు ఉన్నాయి. నిజానికి భారత ప్రభుత్వం ఈ బెట్టింగ్ యాప్ లను ఎప్పటి నుంచో నిషేధించింది. అయితే పలు మార్గాల ద్వారా ఈ యాప్ లు వినియోగ దారులకు అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ బెట్టింగ్ యాప్ లకు ప్రమోషన్ కల్పించిన విషయమై ఇప్పటికే రానా దగ్గుబాటికి తాజాగా ప్రశ్నించారు. అంతకుముందు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవర కొండ, లక్ష్మీ మంచు తదితరులకు సమన్లు పంపినట్లు తెలుస్తోంది. సరోగేట్ యాడ్ల ద్వారా ఈ బెట్టింగ్ యాప్ లను ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ దందా దేశవ్యాప్తంగా వేళ్లూనుకోవడం పలువురిని విస్మయానికి గురి చేస్తోంది. ఈ ఏడాది తొలి మూడు నెలలలోనే ఆన్ లైన్ బెట్టింగ్ వెబ్ సైట్లలో 1.6 బిలియన్ విసిట్లు నమోదు కావడం విశేషం. ఇండియాలో ఆన్ లైన్ బెట్టింగ్ మార్కెట్ విలువ వంద మిలియన్ డాలర్లకు పైబడి ఉంటుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఇక ప్రతి ఏటా పన్నుల ఎగవేసి, 27వేల కోట్లకుపైగా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లు పేర్కొంటున్నారు. బెట్టింగ్ యాప్ దందాపై మంగళవారం దేశంలోని 15 చోట్ల ఏకకాలంలో దాడులు జరిగాయి. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, మధురై, సూరత్ తదితర ప్రదేశాల్లో ఈ దాడులు జరిగాయి. పరి మ్యాచ్ అనే బెట్టింగ్ యాప్ దందాకు సంబంధించి ఈ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ప్రివేన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ విచారణ చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ బెట్టింగ్ దందాలో కోట్లాది మంది భారతీయులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పరోక్షంగా 22 కోట్ల మందికిపైగా ఈ బెట్టింగ్ రాకెట్ ప్రభావానికి గురయ్యారని, 11 కోట్ల మంది రెగ్యులర్ గా బెట్టింగ్ యాప్ లో విసిట్స్ చేస్తున్నట్లు పలు విధాలుగా సేకరించిన సర్వేల్లో నమోదైనట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ, బెట్టింగ్ దందా వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలకు చైతన్య పరిచేందుకు సోషల్ మీడియాలో వివిధ రకాల క్యాంపెయిన్ల కూడా నడుస్తున్నాయి. ఇక బెట్టింగ్ దందా ద్వారా సంపాదించిన సొమ్మును హవాలా మార్గంలో విదేశాలకు వెళుతున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల వివిద అకౌంట్లకు తరలించి, నగదు రూపంలో ఉప సంహరణ జరుగుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

# బుచ్చి బాబు టోర్నమెంట్‌కు కెప్టెన్‌గా ఆయుష్ మాత్రే



ఇంగ్లాండ్‌లో టీమిండియాను అద్భుతమైన విజయానికి నడిపించిన అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత అప్పగించారు. కొత్త జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఈ జట్టులో చాలా మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. భారత జట్టు తరపున టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ జట్టులో చోటు సంపాదించాడు. ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లాండ్‌లో జట్టు చాలా బాగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ 18 ఏళ్ల ఆటగాడిని ఆస్ట్రేలియా పర్యటనకు కూడా కెప్టెన్‌గా నియమించారు. ఇప్పుడు ఆయుష్‌కు మరో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అండర్-19 జట్టు కెప్టెన్, ఓపెనర్ ఆయుష్ మాత్రే ముంబై జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. భారత జట్టు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ 17 మంది సభ్యుల ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు. దీంతో పాటు, అతని సోదరుడు ముషీర్ ఖాన్ కూడా జట్టులో చోటు సంపాదించాడు. ముంబై తరపున 8 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సువేద్ పార్కర్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. బుచ్చి బాబు టోర్నమెంట్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 9 వరకు చెన్నైలో జరుగుతుంది. ఆగస్టు 18న తమిళనాడు డిస్ట్రిక్ట్స్ ఎలెవన్‌తో ఆడటం ద్వారా ముంబై తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది.

# కామన్వెల్త్ క్రీడలకు బిడ్- భారత ఒలింపిక్ సంఘం ఆమోదం




ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్‌వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




# నానితో శేఖర్ కమ్ముల మూవీ?



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీ-వల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని - సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ములకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్.



ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది. ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టు-కుంటు-న్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం.


# పీపుల్ మీడియాపై ముంబై సంస్థ కేసు

## రాజసాబ్ విడుదలపై ప్రభావం



**టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు న**మోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు- తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగింస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.

# డబ్బులిచ్చి ట్రోల్ చేయిస్తున్నారు




తెరపై ఎప్పుడూ చలాకీగా, నవ్వుతూ కనిపించే స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తనలో దాచుకున్న తీవ్ర ఆవేదనను బయటపెట్టారు. కొన్నేళ్లుగా తాను ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ ద్వేషం, ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. ఓ నటిగా తన పని తాను చేసుకుంటున్నా, కొందరు తననే ఎందుకు లక్ష్యంగా చేసుకుని ఇంతలా వేధిస్తున్నారని ప్రశ్నిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలను అడ్డుకోవాలనుకుంటున్నారని... డబ్బులిచ్చి మరీ ట్రోల్ చేయిస్తున్నారని మండిపడ్డారు.ఇటీవల నిఖిల్ తనేజా హోస్ట్ చేసిన 'వి ఆర్ యువా' ప్లాట్‌ఫామ్‌లోని ఓ కార్యక్రమంలో రష్మిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గత కొన్ని సంవత్సరాలుగా నాపై తీవ్రమైన ద్వేషం ప్రదర్శిస్తున్నారు. ప్రతీరోజూ నిద్రలేవగానే నన్ను ద్వేషిస్తూ వచ్చే నెగటివ్ కామెంట్లే కనిపిస్తాయి. అందరికీ నేనే పంచ్ బ్యాగ్‌లా కనిపిస్తున్నానా? ఈ నొప్పిని నేను భరించలేకపోతున్నాను" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు.తన మార్ఫింగ్ డీప్‌ఫేక్ వీడియో ఘటనను గుర్తుచేసుకుంటూ రష్మిక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ఆ డీప్‌ఫేక్ వీడియో వచ్చినప్పుడు నేను చాలా భయపడ్డాను. నాకంటే ఎక్కువగా నా కుటుంబ సభ్యులు, ముఖ్యంగా నా చెల్లెలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. నా కుటుంబంలో ఇలాంటివి చూసే అలవాటు ఎవరికీ లేదు. నావల్ల వాళ్లు భయపడటం నన్ను మరింత బాధించింది" అని తెలిపారు.

"ఒక నటిగా నా పని నేను చేస్తున్నాను. నా నటనతో ప్రేక్షకులను సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తున్నాను. అయినా నాపై ఎందుకింత ద్వేషం? నేనేం తప్పు చేశానని నన్ను ఇంతలా టార్గెట్ చేస్తున్నారు?" అని రష్మిక ప్రశ్నించారు. కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న ఈ వేధింపులు తనను మానసికంగా కుంగదీస్తున్నాయని ఆమె వాపోయారు. ప్రస్తుతం రష్మిక వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె ఆవేదనపై పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు మద్దతు తెలుపుతున్నారు.

# జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.

# ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో ఆర్. నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో ప్రత్యేకంగా వీక్షించిన స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మీడియా తో మాట్లాడారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "నారాయణమూర్తిని అందరం ఎందుకు గౌరవిస్తారు అంటే వారి అభిప్రాయం నచ్చో నచ్చకో ఈ రెండు కాదు. ఆయన చెప్పే తీరు. మీ అభిప్రాయాన్ని మీరు ముందుకు తీసుకెళ్లడంలో మీకున్న నిబద్ధత, మీకున్న నిజాయితీ దాన్ని మాత్రం ఎవ్వరు ప్రశ్నించలేరు. అది మాత్రం నారాయణ మూర్తి సొంతం. నారాయణమూర్తిలా రాజీ పడకుండా బతకడం అందరి వల్ల కాదు. అలా బ్రతకడం అంత తేలిక కాదు. అర్ధరాత్రి స్వాతంత్ర్యం, ఒరేయ్ రిక్షా వంటి చాలా సూపర్ హిట్స్ కొట్టారు నారాయణ మూర్తి. ఈ సినిమాలో గద్దర్ పాట నాకు బాగా నచ్చింది. ఆ పాట గద్దర్ రాశారు అని చెప్పిన తరువాత ఇంకా ఆనందం వేసింది. నాకు ఇష్టమైన రచయిత ఆయన. ఆగస్టు 22 న ఈ సినిమాను థియేటర్స్‌లో చూడండి"అని అన్నారు.పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణ మూర్తి మాట్లాడుతూ "సినిమా నచ్చింది అని త్రివిక్రమ్ శ్రీనివాస్ చెప్పారు సంతోషం. విద్యను ప్రైవేట్ మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి విద్యను జాతీయం చేయాలి. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి అని చాటి చెప్పేదే ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం"అని తెలిపారు.

# ఒటిటిలోకి వచ్చేస్తున్న 'సూపర్‌మ్యాన్'..



సాధారణంగా సూపర్ హీరో చిత్రలకు భలే క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ చిత్రాలను చూసేందుకు చాలా ఇష్టపడుతుంటారు. అందులోనూ సూపర్‌మ్యాన్ సిరీస్‌లో వచ్చే సినిమాలు వేరే లెవల్‌లో ఉంటాయి. డిసి యూనివర్స్ నుంచి వచ్చే ఈ సూపర్ హీరో సిరీస్‌లలో ఏ సినిమా అయినా వేరే లెవల్‌లో ఉంటాయి. 1948 నుంచి సూపర్‌మ్యాన్ సిరీస్‌లో సినిమాలు వస్తున్నాయి. అప్పటి నుంచి ఈ సినిమాకు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాయి. తాజాగా ఈ సిరీస్ నుంచి 'సూపర్‌మ్యాన్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.జూలై 11వ తేదీన సూపర్‌మ్యాన్ లేటెస్ట్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే ఈ సినిమాకు ఊహించినంత స్పందన రాలేదు. ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫర్వాలేదనిపించింది. అయితే విడుదలైన నెల రోజుల్లోనే ఈ సినిమా ఒటిటిలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని సినిమా దర్శకుడు జేమ్స్ గన్ అధికారికంగా ప్రకటించారు. ఈ శుక్రవారం సూపర్‌మ్యాన్ మీ ఇళ్లకు వస్తున్నాడు.. ఈలోపు థియేటర్‌లో అందుబాటులో ఉంటే చూసేయండి అంటూ పేర్కొన్నారు. కాగా, అమెజాన్ ప్రైమ్, యాపిల్ టివి, ఫాండంగో ఒటిటిలో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.

# బెట్టింగ్ యాప్స్ కేసు..

## ఈడీ విచారణకు హాజరైన నటి మంచు లక్ష్మి




అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా నటి, నిర్మాత మంచు లక్ష్మీ ప్రసన్న బుధవారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఉదయం సుమారు 10:30 గంటలకు ఆమె బషీర్‌బాగ్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు.

బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గాను కుదుర్చుకున్న ఒప్పందాలు, అందుకు ప్రతిఫలంగా అందుకున్న పారితోషికం, ఇతర ఆర్థిక లావాదేవీల గురించి ఈడీ అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మంచు లక్ష్మి నుంచి అధికారులు వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ కేసులో ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్ (జులై 30), విజయ్ దేవరకొండ (ఆగస్టు 6), రానా దగ్గుబాటి (ఆగస్టు 11) ఈడీ అధికారుల ఎదుట హాజరై తమ వివరణ ఇచ్చారు. వారిని సైతం అధికారులు సుమారు 4 నుంచి 5 గంటల పాటు విచారించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నమోదైన ఐదు వేర్వేరు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్-1867ను ఉల్లంఘించి, అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించారన్న ఆరోపణలతో సుమారు 29 మంది నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసింది.గతంలో విచారణకు హాజరైనప్పుడు, తాము కేవలం చట్టబద్ధంగా అనుమతి పొందిన ఆన్‌లైన్ స్కిల్-బేస్డ్ గేమ్‌లను మాత్రమే ప్రమోట్ చేశామని రానా, విజయ్ దేవరకొండ చెప్పినట్లు తెలిసింది. మరోవైపు, తాను ఒక గేమింగ్ యాప్‌నకు ప్రచారం చేసినప్పటికీ, మనస్సాక్షి అంగీకరించక ఎలాంటి పారితోషికం తీసుకోలేదని ప్రకాశ్ రాజ్ ఈడీకి వివరించారు. ఈ కేసులో మరికొంత మంది సెలబ్రిటీలను కూడా ఈడీ విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656